


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 16 ఫిబ్రవరి 2026 13 పేజీలు




# మహా జాతరతో కిక్కిరిసిన 'రాజన్న క్షేత్రం'

- రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన భక్తజనసంద్రం
- భీమన్న ఆలయంలో భక్తులకు దర్శన సౌకర్యం
- స్వామివారిని దర్శించుకున్న లక్షలాది మంది భక్తులు
- స్వామివారికి అర్చకుల ప్రత్యేక పూజలు
- రాష్ట్ర ప్రభుత్వం, టీటీడీ తరుపున పట్టు వస్త్రాల సమర్పణ
- స్వామివారిని దర్శించుకున్న మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది
- భక్తులను ఆకట్టుకున్న శివార్చన
- కలెక్టర్, ఎస్పీ పర్యవేక్షణ
- పోలీసుల పటిష్ట భారీ బందోబస్తు

2లో

















# మ్యాజిక్ ఫిగర్ చేరేదెవారు...



- మేయర్ పీఠం కోసం ప్రతిష్టాత్మక పోరు...
- సంఖ్యల సమరం... చివరి నిమిషం వరకు ఉత్కంఠ
- ఒక్క ఓటే గెలుపు నిర్ణయించనుందా?
- తాజా చేరికలతో మారుతున్న రాజకీయ సమీకరణాలు
- పార్టీల్లో కట్టుదిట్టమైన వ్యూహాలు
- విప్ జారీ చేసిన రాజకీయ పార్టీలు
- నేడు కరీంనగర్ మేయర్ ఎన్నిక

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠం చుట్టూ రాజకీయ సమీకరణాలు రోజురోజుకూ ఉత్కంఠను పెంచుతున్నాయి. సంఖ్యాబలం ఆధారంగా కాంగ్రెస్-బిఆర్ఎస్-ఏఐఎఫ్బి-ఎంఐఎం, కొంతమంది స్వతంత్రులు కలిసి మేయర్ పీఠాన్ని దక్కించుకునే వ్యూహంలో ఉన్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది.ప్రస్తుత అంచనాల ప్రకారం ఈ వర్గాల కలిపి బలం 33గా ఉండగా, ఇద్దరు ఎమ్మెల్యేల ఎక్స్ అఫీషియో ఓట్లు కలిస్తే మొత్తం 35కు చేరుతుందని లెక్కలు చెబుతున్నాయి. ఇదే సమయంలో బీజేపీ శిబిరం 30 మంది సభ్యులతో పాటు ముగ్గురు స్వతంత్రులు, ఒక ఎంపీ ఎక్స్ అఫీషియో ఓటుతో కలిపి 34కు చేరుతున్నట్లు అంచనా. ఈ స్వల్ప తేడా నేపథ్యంలో ప్రతి ఓటు కీలకంగా మారింది. 2లో

## సీల్డ్ కవర్‌లో

# జగిత్యాల మున్సిపల్ భవితవ్యం..?

- కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తుది నిర్ణయం
- ఎమ్మెల్యే మాజీ మంత్రి మధ్య రాజీ కుదిరిందా
- నేడు చైర్ పర్సన్ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి



సూర్య జగిత్యాల ప్రతినిధి 2లో

జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక వివాదం మరికొద్ది గంటల్లో సద్దుమనుగనుంది. ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డిలు తమ వర్గం వారికే చైర్ పర్సన్ అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్టానం ముందు బీష్మించుకుని కూర్చున్నారు.

## జగిత్యాలలో పట్టపగలు

# నడి రోడ్డుపై దారుణ హత్య



- పండుగ పూట విషాదం

సూర్య జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల జిల్లా కేంద్రంలో మహా శివరాత్రి పండుగ రోజు విషాదం నెలకొంది. బైపాస్ రోడ్డు సాయిబాబా గుడి సమీపంలో కరీంనగర్ డెయిరి ఎదుట జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన విశ్వనాథ్ (30) ను ఆదివారం గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు కర్రలతో దాడి చేసి దారుణంగా కొట్టి చంపారు. ఈ దాడిలో విశ్వనాథ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. జగిత్యాల రూరల్ మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన (మిగతా 2లో)

# మహా జాతరతో కిక్కిరిసిన 'రాజన్న క్షేత్రం'



**సూర్య, వేములవాడ**

మహా జాతరతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం ఆదివారం శివనామ స్మరణతో మార్మోగింది. స్వామివారిని దర్శించుకోవడానికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు వేములవాడకు విచ్చేశారు. భక్తులకు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో అధికారులు దర్శన సౌకర్యం కల్పించారు. లక్షలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాలు, గుడిచెరువు, జాతరగ్రౌండ్ భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆధ్యాత్మిక పట్టణమైన వేములవాడలో నిర్వహించిన జాతరకు లక్షలాదిగా భక్తులు తరలి వచ్చారు. పట్టణంలోని ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుకాణ సముదాయలు భక్తుల కొనుగోళ్లతో సందడిగా మారింది. జాతరకు వచ్చిన భక్తులు పట్టణవీధుల్లో కలియ తిరిగుతూ ఆధ్యాత్మికతలో మునిగి తేలారు. పట్టణంలోకి ఎలాంటి వాహనాలను అనుమతించకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జాతర సందర్భంగా భీమేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు సేవలు అందించాయి. స్వచ్ఛంద సంస్థలు మూడు రోజులపాటు భక్తులకు ఉచితంగా అన్నదానం నిర్వహించారు. భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు, నీళ్లప్యాకెట్లు, అరటి పండ్లు అందించారు.

**- మహా శివరాత్రి పూజలు**

సర్వ ధర్శనం, కోడెకట్టుట సమయము ఉదయం 5.30 వరకు నుండి రాత్రి 9.30 వరకు కల్పించారు.కుంకుమ పూజ ఉదయం 7.00 గం. నుండి రాత్రి 9:30గం వరకు, ఆభిషేకం ఉదయం 7.00 గం. నుండి ఉదయం 11.30 గం వరకు, శివకళ్యాణం ఉదయం 10:30 గం. నుండి మధ్యానం 12:30 గం. వరకు, అన్నపూజ మధ్యానం 12:30గం. నుండి మధ్యానం 3:30 గం. వరకు, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం మధ్యానం 01:00 గం. నుండి మధ్యానం 2:00 గం. వరకు, పెద్ద సేవ సాయంత్రం 06:00 నుండి సాయంత్రం 07:00 వరకు, పల్లకి సేవ సాయంత్రం 06:00 నుండి సాయంత్రం 07:00 వరకు, మహాలింగార్చన సాయంత్రం 06:00 నుండి సాయంత్రం 08:00 వరకు జరిగాయి.

**- రాష్ట్ర ప్రభుత్వం, టీటీడీ తరుపున పట్టు వస్త్రాల సమర్పణ**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బిసి,రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పట్టు వస్త్రాలను సమర్పించారు.తిరుమల తిరుపతి దేవస్థానం తరపున ప్రతి సంవత్సరం మాదిరిగా శనివారం సాయంత్రం శ్రీ భీమేశ్వర స్వామికి టిటిడి అధికారులు పట్టు వస్త్రాలను సమర్పించారు.

**- ఆకట్టుకున్న శివభక్తుల ర్యాలీ**

శివదీక్షాపరులు మాలవిరమణ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీగా తరలివచ్చారు. వీరి రాక సందర్భంగా పట్టణవీధులు ఆధ్యాత్మికశోభను సంతరించుకుంది. శివనామస్మరణలు... భక్తిగీతాలపనలతో వీధులు మారుమ్రోగాయి. ఈసందర్భంగా పలువురు శివభక్తులు శివుడి వేషాద రణలో ఆకట్టుకున్నారు. చేతిలో త్రిశూలం, డమరుకంతో నృత్యాలుచేశారు. గర్భగుడిలో స్వామివారిని ప్రత్యేక స్పర్శదర్శనం ద్వారా దీక్షవిరమించారు. శివదీక్షపరులు ఆలయానికిచేరుకోవడంతో సాధారణ భక్తుల దర్శనాలు నిలిపివేశారు. శ్రీభీమేశ్వరాలయాలతో పాటు నగరేశ్వర, కేదారేశ్వరాలయాల్లో భక్తులరద్దీ నెలకొంది. భీమేశ్వరాలయంలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు బద్దిపోచమ్మ ఆలయంలో బోనాలు సమర్పించుకుని పూజలు నిర్వహించారు. అనుబంధ దేవాలయాల్లో ఆలయ యాంత్రాంగం భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

**- భక్తుల సందడి...**

మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ పట్టణం జనసంద్రంగా మారింది. పట్టణానికి పలుప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. కోరుట్ల బస్టాండ్ నుంచి ప్రధానదారితో పాటు ప్రధాన బస్టాండ్నుంచి పెద్దసంఖ్యలో భక్తులు ఆలయానికి రావడంతో పట్టణంలోని వీధులన్నీ సంద్రంగా మారాయి. జాత్రాగ్రౌండ్, గుడిచెరువు, జగిత్యాల బస్టాండ్ ప్రాంతాల్లో భక్తులు పోటెత్తారు. జాతర ప్రాంతాల్లో అమర్చిన సిసి కెమెరాల పుటేజ్లను భీమేశ్వర సదన్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పోలీసులు ప్రతినిత్యం పర్యవేక్షించారు. సాయంత్రం ఆలయంలో స్వామివారి కల్యాణమండపంలో మహాలింగార్చన జరిగింది. రాత్రి లింగోద్భవ సమయంలో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకముల ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**- భక్తిశ్రద్ధలతో జాగారాలు, ఉపవాస దీక్షలు**

మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ పరిసరాల్లో భక్తులుజాగారాలు ప్రారంభించారు. శివరాత్రి రోజు నిష్ఠతో ఉపవాస దీక్ష చేస్తే పుణ్యఫలం వస్తుందని భక్తుల ప్రగాఢనమ్మకం. శివుని చెంత దూపదీపాలు, నైవేద్యాలతో జాగారాలు చేయ డం అనవాయితీ. పరమేశ్వరుడికిఅత్యంత ప్రీతికరమైన ఉపవాస జాగారా లను భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించారు. ఆలయ ఆవరణలోని గుడి చెరువులోప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేదిక ముందు భక్తులు. జాగారాలు చేశారు. ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన భక్తులు గోగుపూలు, కందగడ్డలతో వారు బస చేసేనచోటనే.. జ్యోతులు వెలిగించుకుని జాగారాలు చేశారు. తెల్లవారుజాము వరకు శివార్చన నిర్వహించారు.

**- దర్శించుకున్న ప్రముఖులు**

మహా శివరాత్రి పురస్కరించుకొని వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా తెలంగాణ రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దర్శించుకున్నారు. వారిని అర్చకులు ఆశీర్వదించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**- ఘనంగా లింగార్చన..**

మహా శివరాత్రి సందర్భంగా భీమేశ్వర స్వామి సన్నిధిలో మహా లింగార్చన అర్చకులు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగార్చన పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిదులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

**- ఆకట్టుకున్న శివార్చన**

భక్తులకు ఆధ్యాత్మిక భావాన్ని కలిగించేందుకు ఆలయ పార్కింగ్ స్థలంలో శివార్చన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో కళాకారులు వారి కళలను ప్రదర్శించారు. భక్తి గీతాలు, జానపద పాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు, కూచిపూడి, భరత నాట్యం, శివ తాండవం వివిధ నాటకాలు ప్రదర్శించి, భక్తులను అలరింపజేశారు.

**- జాతరా గ్రౌండ్ వద్ద ఎగ్జిబిషన్ ...**

భక్తుల సౌకర్యార్థం జాతర గ్రౌండ్ వద్ద ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. దర్శనానంతరం భక్తులు ఎగ్జిబిషన్లో సందడి చేశారు. సరదాగా కాసేపు కాలక్షేపం చేశారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా మహాశివరాత్రిని గడిపారు.

**- పోలీసుల పటిష్ట భద్రత**

మహాశివరాత్రి జాతర సందర్భంగా పోలీస్ శాఖ తరుపున సుమారు 1200 పోలీస్ అధికారులు, సిబ్బంది తో జిల్లా మహేష్ బి గీతే నేతృత్వంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల్లో బందోబస్తులో ఉండే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వివిధ శాఖల సమన్వయంతో సుదూర ప్రాంతాల నుండి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో రాజన్న దర్శన అయ్యేలా చర్యలు చేపట్టారు. పట్టణంలో ప్రధాన కూడళ్ల వద్ద,పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉండే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు.







# మ్యాజిక్ ఫిగర్ చేరేదేవారు ...

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

కార్పొరేషన్ సభ్యులు 66, ఎక్స్ అఫీషియో సభ్యులు 03 (ఎంపీ, కరీంనగర్ ఎమ్మెల్యే, మనకొండూరు ఎమ్మెల్యే )మొత్తం 69..మ్యాజిక్ ఫిగర్ 35...

ఒక వర్గం వివరాలు...కాంగ్రెస్-14,బిఆర్ఎస్-09,ఎంఐఎం-03,ఏఐఎఫ్బి-02,స్వతంత్రులు-05,ఎక్స్ అఫీషియో ఓట్లు (ఎమ్మెల్యేలు) - 02లతో కలిపి మొత్తం 35 మ్యాజిక్ ఫిగర్కు చేరింది. మరోవైపు బీజేపీ శిబిరం కూడా తన బలాన్ని సమీకరించుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది.బీజేపీ- 30, స్వతంత్రులు - 3ఎక్స్ అఫీషియో ఓటు (ఎంపీ) - 1లతో కలిపి మొత్తం 34మంది బలం ఉంది.ఈ స్వల్ప తేడా కారణంగా ప్రతి ఓటు కీలకంగా మారింది.

ఇదిలా ఉండగా తాజా రాజకీయ చేరికలు సమీకరణాలను మరింత ఆసక్తికరంగా మార్చాయి. 13వ డివిజన్ ఇండిపెండెంట్ కార్పొరేటర్ తెల్ల లక్ష్మి, 15వ డివిజన్ ఏఐఎఫ్బి నుంచి గెలిచిన విఫల సాయి జ్యోతి, 39వ డివిజన్ ఇండిపెండెంట్ కార్పొరేటర్ మాసం గణేష్, 17వ డివిజన్ కార్పొరేటర్ వేముల కవిత - వీరంతా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ చేరికలు మేయర్ పోరులో బీజేపీ బలం పెంచే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు.ఇందులో ఎవరు చివరివరకు ఉంటారా అనేది ప్రశ్న..

ఇక మరో కీలక పరిణామంగా ఏఐఎఫ్బి తమ ఇద్దరు సభ్యులకు విప్ జారీ చేయడం గమనార్హం. పార్టీలు తమ శ్రేణులను కట్టుదిట్టం చేసుకుంటూ ఒక్క ఓటు కూడా చేజారనీయకూడదనే ధోరణిలో ఉన్నట్లు ఇది సంకేతం ఇస్తోంది.

మొత్తంగా చూస్తే, కరీంనగర్ మేయర్ ఎన్నిక కేవలం పదవి పోరు కాదు - ఇది రాజకీయ వ్యూహాలు, చేరికలు, పార్టీ ఐక్యతల పరీక్షగా మారింది. చివరి క్షణం వరకు సమీకరణాలు మారే అవకాశముండటంతో, ఎవరి లెక్కలు ఫలిస్తాయో అన్న ఉత్కంఠ నెలకొంది.

గమనిక: పై వివరాలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న అంచనాలు, చేరికల ఆధారంగా రూపొందించిన విశ్లేషణ మాత్రమే.

# జగిత్యాలలో పట్టపగలు నడి రోడ్డుపై దారుణ హత్య

(మొదటి పేజి తరువాయి)

ఓ వివాహితతో మృతుడు అక్రమ సంబంధం పెట్టుకున్నాడని, ఆ వివాహిత భర్త మరొకరితో కలిసి ఆటోలో వచ్చి కర్రలతో దాడి చేసి చంపి ఉండవచ్చని స్థానికంగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సీల్డ్ కవర్ లో జగిత్యాల మున్సిపల్ భవితవ్యం....?

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఎమ్మెల్యే సమిండ్ల వాణి శ్రీనివాస్ ను చైర్ పర్సన్ గా ప్రతిపాధించగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి తోపారపు లావణ్య రజినీకాంత్, ములాస్తం లావణ్య మహేష్ లకు మద్దతు తెలుపుతున్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యేను సమన్వయ పరుచుకుని చైర్ పర్సన్ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కూడా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. అయితే మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఇద్దరి మధ్య పంచాయతీ అధిష్టానానికి తలనొప్పిగా మారగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యవేక్షణలో వివాదం పరిష్కారం అయ్యే దిశగా చర్చలు కొనసాగుతున్నట్టు తెలుస్తుంది. ఈ క్రమంలో పార్టీ అధిష్టానం సీల్డ్ కవర్ లో చైర్ పర్సన్ పేరును ఖరారు చేసినట్టు సమాచారం. అధిష్టానం ప్రతిపాధించిన పేరును ఎమ్మెల్యే, మాజీ మంత్రి, వారి వర్గీయులు ధ్రువీకరించాలని అధిష్టానం అల్టిమేటమ్ జారీ చేసినట్టు తెలిసింది.

**- చైర్ పర్సన్ ఎన్నిక కోసం బల్దియా ముస్తాబు**

జగిత్యాల చైర్ పర్సన్ ఎన్నిక కోసం బల్దియా ముస్తాబు అయ్యింది. ఎన్నిక నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు అధికారులు పూర్తి చేశారు. ఉదయం 10 గంటల లోపు చైర్ పర్సన్ పోటీలో ఉండే అభ్యర్థులు బీ-ఫారముల సమర్పిస్తారు. ఎన్నికైన చైర్ పర్సన్ 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఓటింగ్ లో ఎక్స్-ఆఫీషియో సభ్యులుగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ రమణలు ఉండనున్నారు. కాంగ్రెస్ చైర్ పర్సన్ ఎంపికకు ఏఐసీసీ పరిశీలకుడు సంపత్, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తుది నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో మరికొద్ది గంటల్లో చైర్ పర్సన్ ఎంపిక వివాదం సద్దుమనుగనుంది



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 16 ఫిబ్రవరి 2026




జాతర ఏర్పాట్లపై...
# భక్తులతో ఇంచార్జి కలెక్టర్ మాటామంతీ

**సూర్య, వేములవాడ**
మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తుల మధ్యకు వెళ్లిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, యంత్రాంగం చేసిన ఏర్పాట్లపై భక్తుల స్పందనను నేరుగా తెలుసుకున్నారు.దర్శనానికి వచ్చిన భక్తులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, ప్రభుత్వ యంత్రాంగం కల్పించిన సౌకర్యాలు భక్తులకు ఎంతవరకు ఉపయుక్తంగా ఉన్నాయో ఆరా తీశారు. పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, క్యూ లైన్లలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భక్తుల సౌకర్యార్థం చేపట్టిన ఇతర చర్యలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా దర్శన క్యూ లైన్ వైపు వెళ్తున్న మహిళలతో కాసేపు ఆత్మీయంగా సంభాషించారు."జాతర ఏర్పాట్లు ఎలా ఉన్నాయి? ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా?" అంటూ ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భక్తులు స్పందిస్తూ, యంత్రాంగం చేసిన ఏర్పాట్లు బాగున్నాయని, సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.



# నేడే చైర్మన్ వైస్, చైర్మన్ల ఎంపిక

## - సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాట్లు చేసిన అధికారులు
## - చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థులపై కొనసాగుతున్న ఉత్కంఠ

**సూర్య, రాజన్న సిరిసిల్ల**
సిరిసిల్ల పురపాలక సంఘం చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నికకు రంగం సిద్ధమైంది. గత కొన్ని రోజులుగా సాగుతున్న ఉత్కంఠకు మరికొద్ది గంటల్లో తెరపడనుంది. సోమవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో ఈ ఎన్నిక ప్రక్రియ నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 10:30కు చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రారంభం కాగ, 11:30కు ఓటింగ్ జరగనుంది. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మొత్తం 39 వార్డులు ఉండగా 27 వార్డులు బిఆర్ఎస్, 5 వార్డులు బిజెపి, 6 వార్డులు కాంగ్రెస్ గెల్చుకోగా, ఒక



వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుపొందిన విషయం తెలిసిందే.సోమవారం జరిగే మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించిన బిఆర్ఎస్ పార్టీ చైర్మన్, వైస్ చైర్మన్ పీఠాలను కైవసం చేసుకోవడం లాంచనమే అయినప్పటికీ, ఈ అదృష్టం ఎవరిని వరించనుందో అన్న ఉత్కంఠ కొనసాగుతోంది. ఇప్పటికే చైర్మన్ రేసులో మాజీ మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణితో పాటు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ సతీమణి మంచె రేణుక, గుండ్లపల్లి నీరజా పూర్ణేందర్, దార్ణం అరుణల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. మరో వైపు వైస్ చైర్మన్ పదవిని ఆనవాయితి ప్రకారం పద్మశాలి సామాజిక వర్గానికి గనక ఇస్తే దార్ల సందీప్, బింగి రామాంజనేయులు పేర్లు పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. ఏది ఏమైనా మరి కొద్ది గంటల్లోని సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌పై ఉన్న ఉత్కంఠకు తెర పడనుంది.

# అంగరంగ వైభవంగా "జంగమయ్య" పండగ

## - మహాశివరాత్రి వేళ కిక్కిరిసిన శివాలయాలు - మార్కండేయ ఆలయంలో శివకల్యాణం

**సూర్య, గంభీరావుపేట**
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారాన్ని అందిస్తున్న ఆ పరమశివుడు హర హర మహాదేవ శంభో శంకర అంటూ.. "జంగమయ్య" ను భక్తిశ్రద్ధలతో కొలిచేందుకు చిన్న పెద్ద అందరు కలిసి ఆదివారం తెల్లవారుజాము నుండే స్నానాలు ఆచరించి ఆదిదంపతులను దర్శించుకునేందుకు భక్తులు శివాలయాలకు క్యూ కట్టారు. శివాలయాలు విద్యుత్ దీపాల అలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు. జాగరణ ఉండే భక్తుల కోసం పలు ఆలయాల్లో అన్ని సౌకర్యాలు కల్పించారు. పలు ఆలయాల్లో



సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు సంకీర్తనలు నిర్వహించారు.

**- మార్కండేయ దేవాలయంలో శివ కళ్యాణం..**
గంభీరావుపేట మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం గరుడ వాహనంపై స్వామివారిని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జంగం విద్యాసాగర్ గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ సర్పంచ్ మల్లు గారి పద్మ , వార్డు సభ్యులు దేవసాని కృష్ణ, పిట్ల శ్రీమతి, పద్మశాలి సంఘ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**
వేములవాడ మహా శివరాత్రి జాతర, మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. అధికారులు అందరూ వేములవాడ మహా శివరాత్రి జాతర, ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.



# అనంతపల్లి అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘన నివాళి

**- వీర జవాన్ల త్యాగం ఎప్పటికీ మరువలేనిది**
**- అసిస్టెంట్ ప్రొఫెసర్ కన్నం సుదర్శన్**

**సూర్య, బోయినపల్లి**



2019 ఫిబ్రవరి 14న జమ్మూ-కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో భారత దేశాన్ని కలచివేసిన ఉగ్రదాడి జరిగింది. కన్నం సుదర్శన్ మాట్లాడుతూ ఈ దాడిలో మన భారత సైన్యానికి చెందిన 40 మంది జవాన్లు అమరులయ్యారు. దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన ఆ వీర జవాన్ల త్యాగం ఎప్పటికీ మరువలేనిది. వారి ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా అమరులైన జవాన్లకు మా ఘన నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము. దేశ సమగ్రత, ఐక్యత కాపాడటంలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను గుర్తించి దేశ భక్తితో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని కన్నం సుదర్శన్ తెలిపాడు.

# సైకిల్‌ని ఢీకొన్న బస్సు

**- ఒకరు మృతి**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**
సైకిల్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గంభీరావుపేట మండలం గోరింటాలకు చెందిన బత్తుల రాజయ్య (60) సైకిల్‌పై గొల్లపల్లి నుండి ఎల్లారెడ్డిపేటకు వస్తుండగా కరీంనగర్ కు చెందిన ఆర్టీసీ బస్సు ఎల్లారెడ్డిపేట శివారులో రాజయ్య సైకిల్‌ను ఢీకొనగా రాజయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా సంతు సేవాలాల్ జయంతి వేడుకలు

**సూర్య, గంభీరావుపేట**
సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని గంభీరావుపేట మండలంలోని తండాలలో సంత్ సేవాలాల్ జయంతి ని తండావాసులు ఘనంగా నిర్వహించారు. తండాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు

## - ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ - సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**సూర్య, రాజన్న సిరిసిల్ల**
రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) నిబంధనల మేరకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 16వ తేదీన సోమవారం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం చేస్తున్న ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. ముందుగా సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో కౌన్సిల్ సమావేశ మందిరంలో చేసిన ఏర్పాట్లను పరిశీలించి, అధికా రులకు పలు సూచనలు చేశారు. నిబంధనల ప్రకారం




కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం.. అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఇక్కడ సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, అధికారులు శ్రీనివాసాచారి, అన్వార్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

# జగిత్యాల

సోమవారం 16 ఫిబ్రవరి 2026 **4**


# హర...హర...మహాదేవ శంభోశంకర

## - శివనామ స్మరణతో మారు మ్రోగిన కోటిలింగాల శైవక్షేత్రం

**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కోటి లింగాల పార్వతికొటేశ్వరస్వామి ఆలయం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తుల శివ నామ స్మరణతో ఆదివారం మారుమ్రోగింది. తెల్లవారు జామున ఆలయ అర్చకులు స్వామివారిని గోదావరి జలములతో అభిషేకించి,లింగార్చన, రుద్రాభిషేకం జరిపిన అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించారు.ఉదయం తెల్లవారిజమున 4గంటల నుంచి వివిధ ప్రాంతాలనుండి భక్తులు అధిక సంఖ్యలో కోటిలింగాలకు పోటెత్తారు. ఈ సందర్భంగా పుణ్య స్నానాలు విచ్చేసిన భక్త జనంతో గోదావరి జనసంద్రమైంది.భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి కొటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ఏర్పాటు చేసిన క్యులైన్లో బారులు తీరారు.భక్తుల శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. కోటి ఇసుక రేణువులతో



చేసిన స్వైకత లింగం కొటేశ్వరస్వామికి భక్తి శ్రద్ధలతో అభిషేకాలు చేసి,జగరణాలు చేయడం ద్వారా పూర్వ జన్మలో చేసిన పాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.భక్తులు ఉదయం నుంచి రాత్రి వరకు అభిషేకాలు, అఖండ దీపారాధన, బిల్వార్చనలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు.లక్షలాది సంఖ్యలో భక్తులు తరలిరావడంతో భక్తుల సౌకర్యం కోసం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయకమిటీ చైర్మన్ పూదరి రమేష్, ఈఓ కాంతారెడ్డి తెలిపారు.

**- ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు పై భక్తుల హర్షం...**

కోటిలింగాల కొటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా సిఐ రాం నరసింహారెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఐ ఉదయ్ కుమార్ ప్రత్యేక పోలీసు సిబ్బందితో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టారు. పోలీసు శాఖ ఏర్పాట్లుపై భక్తులు, పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ శైవక్షేత్రానికి కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాల నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తెలుస్తోంది.





# మతతత్వ పార్టీలకు మాలలు పనికి రారా..?

## - వైస్ చైర్మన్ పదవిని మాలలకు ఇవ్వాలి - మాల సంఘాల జేపీసీ జనరల్ సెక్రెటరీ బిట్లుగు కార్తీక్..

**సూర్య మెట్‌పల్లి**

మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన మతతత్వ జాతీయ పార్టీ లో పదవులకు మాల కులస్తులు పనికి రారా అని మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని మాలలకు ఇవ్వాలని మెట్‌పల్లి మాల సంఘాల జేపీసీ నాయకులు జనరల్ సెక్రెటరీ బిట్లుగు కార్తీక్ కోరారు. ఆయన విలేకరులకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో 03, 13,16,4 వార్డులు ఎస్సీలకు కేటాయించడం జరిగిందని ఆ వార్డులలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు గెలిచారని మున్సిపల్ పాలకవర్గంలో మాల సామాజిక వర్గానికి వైస్ చైర్మన్ పదవిని ఇవ్వాలని అన్నారు. మున్సిపాలిటీని కొమిరెడ్డి రాములు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ ఏర్పాటు కొరకు మాల సంఘాలు ఆనాటి మెట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములుకు వినతి పత్రం సమర్పించారని మున్సిపాలిటీ ఏర్పాటు లో మాల



సంఘాలు ఎంతో కృషి చేశాయని అన్నారు. 5 వేల పైచీలుకు జనాభా ఉన్న మాలలకు అన్యాయం జరుగుతుందని. వైస్ చైర్మన్ పదవి ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల సంఘాల నాయకులు కారం నరేష్, గుమ్మడి విక్రమ్, కారం కిషోర్, బక్కూరి మధు, మూగల శేఖర్, కరికి చిన్న గంగారం, దొంగేరీ నరేష్, రాసమొల్ల సురేష్, కావలి బాల కిషన్, మేకల వెంకట్ మేకల రాజేష్, బూరం సంజీవ్, సురేష్, మేకల ఉపేందర్, భూరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుబ్బరాజన్న ఆలయంలో శివరాత్రి వేడుకలు

**సూర్య సారంగాపూర్**

జగిత్యాల జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బరాజన్న ఆలయంలో ఆదివారం మహాశివ రాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులు కోడ్ మొక్కులు,నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు, అభిషేకం వంటి మొక్కలు చెల్లించుకున్నారు. మాజీ కరీంనగర్ డి సి ఎం ఎస్ చైర్మన్ అల్లాల శ్రీకాంత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి ప్రవీణ్ దంపతులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారిని తీర్థ ప్రసాదాలు, శాలువ కప్పి సన్మానించారు. సారంగాపూర్ మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత త్రాగు నీరు అందించారు.జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి



ఇబ్బందులు తలెత్తకుండా జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై పాకాల గీత బందోబస్తు చర్యలు చేపట్టారు. అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ మేనేజ్‌మెంట్ అవిజిత్ చక్రవర్తి,ఇంద్రనీల్ చట్టర్జీ, జిల్లా ఇన్‌చార్జ్ శ్రీ జగదీశ్వర్ రావు, శివ కుమార్,సేల్స్, టెక్నికల్ బృందం వారి సహకారంతో, స్థానిక అల్ట్రాటెక్ డీలర్ జై శ్రీ రామ్ ట్రేడర్స్ వారి సహకా రంతో గ్రామ సర్పంచ్‌లు కొలపాక రాధా రాజు, ఆకుల రమేష్,ఉప సర్పంచ్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ బొడుపెల్లి రాజన్న చేతుల మీదుగా భక్తులకు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి అనూష,వ్యవస్థాపక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య,సర్పంచులు కొలపాక రాధ రాజు,ఆకుల రమేష్,రెంటం జగదీష్ ,ధర్మకర్తలు రామచందర్ రెడ్డి,వాసం శ్రీనివాస్, బిఆరెస్ మండల అధ్యక్షుడు తేలు రాజు పాల్గొన్నారు.



# గంగమ్మ దేవాలయంలో ఐఎంఏ అధ్యక్షుడి పూజలు

## - ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ

**సూర్య మెట్‌పల్లి**



పట్టణ ఐఎంఏ అధ్యక్షుడు వెంకటేశ్వర పిల్లల హాస్పిటల్ వైద్యుడు జంగిటి గంగాసాగర్ లావణ్య దంపతులు మహా శివరాత్రి సందర్భంగా పట్టణంలోని పెద్ద చెరువు గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివ లింగానికి అభిషేకం చేశారు. గంగమ్మ దేవాలయ కమిటీ సభ్యులు గంగాసాగర్ దంపతులతో పాటు బిజెపి నాయకులు లోలపు అనిల్‌లను పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ రంజిత్, ఆరుముల్ల రాజయ్య, మాన్కల చిన్నయ్య, నర్సయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# కన్న తండ్రిని గెంటేసిన కూతురు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన వొద్దెనపెల్లి రాజయ్య (76) అనే వృద్ధ తండ్రిని కన్న కూతురు సుశీల, అల్లుడు రమణలు శని వారం రాత్రి తిట్టి బలవంతంగా ఇంట్లోంచి గెంటివేశారు.ధీంతో సదరు వృద్ధుడు సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. తన ఇంటిలో రాత్రి ఆశ్రయమిచ్చి ఆదివారం ఉదయమే కూతురు, అల్లుడిని సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ కార్యాలయా నికి హరి అశోక్ కుమార్ పిలిపించి తండ్రి భూములు, ఇల్లు పట్టా చేయించుకొని, పోషించక గెంటి వేసిన విషయం లో తీవ్రంగా మందలించారు. వృద్ధ తల్లి దండ్రుల సంరక్షణ చట్టం ప్రకారం ఆ భూములు, ఇల్లు తండ్రి పేరిట చేయిస్తామని, 6 మాసాల జైలు శిక్ష వేయిస్తామని హెచ్చరించారు.కౌన్సిలింగ్ మేరకు ఇక ముందు వెళ్లగొట్టమని, పోషణ, వైద్య ఖర్చులు పెట్టుతూ సంరక్షిస్తా మని అసోసియేషన్ కు ఒప్పంద పత్రం రాసిచ్చి ఆ వృద్ధుని వారి ఇంటికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రతినిధులు గౌరి శెట్టి విశ్వ నాథము, వెల్ముల ప్రకాష్ రావు, పి.సి. హన్మంత్ రెడ్డి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ చాలీసా పుస్తకాలు ఉచితంగా పంపిణి

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము వారి ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల రూరల్ మండలం పొలాస శివార్ల లోని వేయి లింగాల దేవాలయములో మహా శివరాత్రి సందర్భంగా దర్శనము కొరకు విచ్చేసిన భక్తులకు శ్రీ సాయి జ్ఞానయజ్ఞం ట్రస్ట్, విజయవాడ, తిరు సాయి ఆధ్వర్యం లో హనుమాన్ చాలీసా బుక్స్‌ను ఉచితంగా పంపిణి చేసారు. ఈ కార్యక్రమములో శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్- లత, సహాయ కార్యదర్శి భారతల రాజసాగర్- గీత, సహన, సంధ్య, వేణుగోపాల్ పాల్గొన్నారు.

# నేడు నూతన మున్సిపల్ పాలక వర్గం ప్రమాణ స్వీకారం

## - చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక సైతం నేడే

**సూర్య,రాయికల్**



రాయికల్ మున్సిపల్ కార్యాలయం లో సోమవారం ఉదయం 11.00 గంటలకు నూతనంగా ఎన్నికైన పాలక వర్గ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించబడుతుందని మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు తెలిపారు.ప్రమాణ స్వీకార అనంతరం మద్యాహ్నం 12:30 గం,,లకు చైర్ పర్సన్ ఎన్నిక, తదుపరి వైస్ చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు.




నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

సోమవారం 16 ఫిబ్రవరి 2026 5


# కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం

## - భక్తుల తో కిటకిటలాడిన ఆలయాలు







**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలంలో పలు గ్రామాల్లో మహా శివరాత్రి పురస్కరించుకొని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండుగగా శివ పార్వతిల కళ్యాణం జరిగింది. రాగినేడులో ఆదివారం మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయం దత్తత దేవాలయం రాగినేడు శ్రీస్వయంభూ నాగలింగేశ్వరస్వామి ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి, ఇతర జిల్లాల నుండి వేలాది సంఖ్యలో భక్తులు తరలి వచ్చి పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో శివ కళ్యాణం కన్నుల పండువగా జరిపించారు. వేలాది మంది భక్తులు శివ కళ్యాణం తిలకించి పరవశించారు. శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. శివుడి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఆలయ నిర్మాణ కర్త, తెలంగాణ పోలీస్ హౌజింగ్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్, కోలేటి శ్రీనివాస్ దంపతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, ప్రముఖులు హాజరై పూజలుఅభి, షేకాలు చేసి శివ కళ్యాణం తిలకించారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గుమ్మడి విజయ్, సర్పంచ్ సోమ కుమార్, పంచాయితీ కార్యదర్శి సంతోష్ రెడ్డి, గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణలో ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న అనుభూతిని పొందామని నిర్వాహకులను భక్తులు అభినందించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రూరల్ పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. రాత్రి పూట భక్తులు శివ జాగరణ చేశారు. కాంతార, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రాత్రి వేళల్లో ఆలయం ప్రవేశ ద్వారం నుండి గుడి వరకు విద్యుత్ దీపాల కాంతులు దగదగ మెరిశాయి. నాగలింగేశ్వర స్వామి ఆలయం విద్యుత్ దీపాల కాంతులతో దేదీప్యమానంగా వెలుగొందింది. అలాగే పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట, పెద్దకల్వల, భోజన్నపేట మల్లిఖార్జున స్వామి దేవాలయాల్లో, గౌరెడ్డిపేట జీలుగుల మల్లన్న ఆలయంలో, బ్రాహ్మణపల్లి శ్రీమడేలేశ్వర స్వామి ఆలయంలో, పలు గ్రామాలలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# మహాశివరాత్రి సందర్భంగా నాగలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా వేడుకలు

## - ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రత్యేక పూజలు

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం, రాములపల్లి (ర్యాకల్ దేవపల్లి) గ్రామంలోని ప్రసిద్ధ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు స్వామివారికి పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం, మహామంగళహారతి నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులు స్వామివారి ఆశీస్సులు తీసుకుని ఎలిగేడు మండల ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ఉండాలి అని అన్నారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి భక్తి పారవశ్యంతో నిండిపోయింది. ప్రతి సంవత్సరం ఈ ఆలయానికి ఎలిగేడు మండలం మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు.మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన భక్తులందరికీ, స్వామివారి కటాక్షంతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో, ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు మద్దెల రమాదేవి-సంపత్, సిద్ధ తిరుపతి, కప్పల ప్రవీణ్, వెంకట్ రెడ్డి, వెంకటేష్, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు, గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించగా, భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించబడింది.



# క్రిసెంట్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం, ఇప్పలపల్లి గ్రామ పరిధిలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో క్రిసెంట్ పాఠశాల ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ ఎండి జాఫర్ అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి క్రిసెంట్ పాఠశాలల అధినేత సయ్యద్ వజహతుల్లా అయాజ్, సీఈఓ సయ్యద్ తహబిలాల్, ఎండి జమీరుద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సయ్యద్ వజహతుల్లా అయాజ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని అన్నారు.పరీక్షలు విద్యార్థుల విజ్ఞానాన్ని మాత్రమే పరీక్షిస్తాయని, కానీ జీవితం అనుభవం, నైతిక విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు, మంచి ప్రవర్తన, సామాజిక అవగాహనను నేర్పుతుందన్నారు. భవిష్యత్తులో అనుకూలమైన ఫలితాలు రాకపోయినా నిరాశ చెందకుండా, ఓటమిని రేపటి విజయానికి పునాదిగా భావిస్తూ ధైర్యంగా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా సీఎం కప్ రాష్ట్రస్థాయి జావలిన్ పోటీలకు ఎంపికైన పదో తరగతి విద్యార్థి ఎండి ఇర్ఫాన్‌ను అతిథులు ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, ఉపన్యాసాలు కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చాయి.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎండి షరీఫ్, సీనియర్ ఉపాధ్యాయుడు బైరి రాజా వీరు, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎండి నాజీమ్‌తో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన నూతన సీ&ఎండీ



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ నూతన సీ&ఎండీ డా.బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదివారం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ నూతన చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ గా ఆయన ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కలిసి బొకే అందించారు. సింగరేణి సంస్థ పై చర్చించారు.

# శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం వేడుకలు నిర్వహించారు.స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర మాఘ బ॥ త్రయోదశి మహాశివరాత్రి సందర్భంగా ఉమామహేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవము" జరుపించారు. శనివారం రోజున సా॥ 07-00గం॥లకు స్వామివారి జోడు సేవాలు, ఎదురు కోళ్ల సేవా కార్యక్రమములు నిర్వహించిన విషయం విధితమే. ఆదివారం ఉ॥ 05-00 గం॥ ల నుండి మద్యాహ్నం 02-30 వరకు స్వామివారికి అభిషేకం, మ॥ గం॥ 03-15 ని॥ల నుండి స్వామివారి కళ్యాణఘటం నిర్వహించారు.. అనంతరం స్వస్తిశ్రీ పుణ్యావాచకం అంకురార్పణం, ధ్వజారోహనం జరుపించారు. సా॥ 06-30ని॥ల నుండి రుద్రహవనము ప్రసాద వితరణ జరిగింది.రా॥ గం॥ 09-30 ని॥ ల నుండి మహారుద్రాభిషేకం, రా॥ గం॥ 12-01 ని॥లకు లింగోంద్భవకాల యందు బిల్వార్చనము జరిగింది.ఈ మహోత్సవానికి భక్త జనులందరు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 'శ్రీ ఉమామహేశ్వర స్వామి' కళ్యాణ మహోత్సవం మహాశివరాత్రి వేడుకలలో స్థానిక సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు, బొల్లావరం విజయానందరావు,వాసుదేవరావు, బూరుగు రాజు గౌడ్, బొంకూరు పోచం, బూస.కనకయ్య, నాయకులు భారీగా భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ చంద్రమౌళీశ్వర ఆలయంలో భక్తుల సందడి

**సూర్య, సెంటినరీ కాలనీ**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ చంద్రమౌళీశ్వర దేవాలయంలో ఉదయం నుంచే భక్తుల రద్దీ కనిపించింది. శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించగా, భక్తులు క్రమపద్ధతిలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి, గ్రామ ప్రజల సుఖశాంతులు, అభివృద్ధి కోసం ప్రార్థించారు. సమాజంలో ఐక్యత, సత్సంకల్పాలు నెలకొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు మెడగొని శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు పూజల్లో పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసింది.



# రాజన్న ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## - మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

మహాశివరాత్రి పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా మంత్రిగా వేములవాడ శ్రీ బీమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పట్టు వస్త్రాలు సమర్పించారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ప్రాముఖ్యత కలిగిన దేవాలయం అన్నారు.ఆనాడు వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం పోరాటం చేశామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేబినెట్ మంత్రులు శాసన సభ్యుడు చొరవతో వేములవాడ ఆలయం అభివృద్ధి చేస్తున్నామన్నాడు.వేములవాడ రాజన్న ఆశీర్వాదంతో రాష్ట్రమంతా మంచి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ రాజన్న ఆలయం, సమ్మక్క సారలమ్మ ఆలయం పేదల దేవుడు ప్రజల విశ్వాసంతో ప్రభుత్వం ఈ ఆలయాలను



అభివృద్ధి చేస్తుందన్నారు. పేదల పట్ల ప్రభుత్వం సానుకూలతగా ఉందని చెప్పడానికి వేములవాడ సమ్మక్క సారలమ్మ ఆలయాల అభివృద్ధిఅని స్పష్టం చేశారు.వేములవాడ రాజన్న ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి అవరోధాలు లేకుండా ఉండాలని స్వామివారిని కోరుకున్నారు.ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వేములవాడ పరమ శివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నానీ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజుల పాటు మహా శివరాత్రి సందర్భంగా వేములవాడలో ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు.వేములవాడలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయనీ, భీమేశ్వర ఆలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందన్నారు.వేములవాడ రాజన్న ఆలయం దక్షిణ కాశిగా పేరు గాంచిందనీ, లక్షలాది మంది భక్తుల విశ్వాసం ఉండేలా 150 కోట్ల రూపాయలతో 4 ఎకరాల్లో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నాడు. ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి మంత్రులు ఆలయ అభివృద్ధి పై పర్యవేక్షిస్తున్నారనీ, మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంచి పరిపాలన అందిస్తూ పారదర్శక పాలన అందిస్తూ రాబోయే రోజుల్లో ప్రజా పాలన ప్రభుత్వం రావాలని వేడుకుంటున్నానీ పేర్కొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 163 BNSS (సెక్షన్ 144) అమలు

## - మున్సిపల్ పరోక్ష ఎన్నికల దృష్ట్యా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఉత్తర్వులు

## - ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 16న జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీల ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పరోక్ష ఎన్నికల సందర్భంగా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 163 BNSS (గతంలో సెక్షన్ 144) ఉత్తర్వులను అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐ.పి.ఎస్.తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణ, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు చొప్పదండి, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడటం నిషేధం.ఈ



ఉత్తర్వులు ఫిబ్రవరి 16 ఉదయం 6 గంటల నుండి ఫిబ్రవరి 17 ఉదయం 6గంటల వరకు అమల్లో ఉంటాయి. ఏదైనా చట్టబద్ధమైన సమావేశాలు నిర్వహించాలన్నా సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరి. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఈ ఉత్తర్వుల నుండి కింది వారికి మినహాయింపు ఉంటుంది. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు, సైనిక సిబ్బంది, హోంగార్డులు, అంత్యక్రియల ఊరేగింపులు, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, వైద్య మరియు అత్యవసర సేవలు సమర్థ అధికారి నుండి ప్రత్యేక అనుమతి పొందిన వ్యక్తులు /బృందాలు,మున్సిపల్ పరోక్ష ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు ప్రజలు,ప్రజా ప్రతినిధులు పోలీసు యంత్రాంగానికి సహకరించాలని కమిషనర్ కోరారు.

# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

## - అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

## - భక్తులతో కిటకిటాలాడిన శైవ క్షేత్రాలు

**సూర్య - మానకొండూర్**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మానకొండూర్ మండలంలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి.ఓం నమః శివాయ నామ స్మరణలతో మారుమోగాయి. తెల్లవారుజాము నుంచే శివాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. శివరాత్రి సందర్భంగా ఆలయాలలో వేదపండితులు అభిషేకాలు, అర్చనలు, రుద్రాభిషేకాలు, శివపార్వతుల కళ్యాణం, విశేష పూజలు నిర్వహించారు. మండలంలోని ఈదులగట్టేపల్లి, గంగిపల్లి, కొండపల్కల, లింగాపూర్ గ్రామాలలోని శివాలయాలలో ఆలయ ధర్మకర్తలు శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గంగిపల్లి గ్రామంలోని యేదుగుట్ట మల్లిక్లార్జున స్వామి



ఆలయానికి పల్లకిని బండ శ్యామల - రవీందర్ రెడ్డి దంపతులు అందించారు. శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు కానుకలు సమర్పించి, కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు.ఈ కళ్యామమహోత్సవాలలో గంగిపల్లి, కొండపల్కల,లింగపూర్, ఈదుల గట్టేపల్లి, వన్నారం,శంషాబాద్ గ్రామాల సర్పంచులు వాల ప్రదీప్ రావు,మాడ లక్ష్మి- తిరుపతి రెడ్డి,మోటం సమ్మవ్వ -సమ్మయ్య,మీస సత్య నారాయణ,తాళ్లపల్లి సంపత్,మెరుగు కళావతి-సంపత్,గంగిపెల్లి మల్లికార్జున స్వామి ఆలయం చైర్మన్ రెడ్డి సంపత్ రెడ్డి, కొండపల్కల శివాలయం చైర్మన్ అడప రవి, లింగాపూర్ లింగేశ్వరాలయం వ్యవస్థాపకులు పోల్సాని దేవేందర్ రావు, ఆయా ఆలయాల కార్యవర్గ సభ్యులు కోత్తి రెడ్డి రామకృష్ణా రెడ్డి, మాడ సంపత్ రెడ్డి, సైండ్ల పురుషోత్తం, దానివేని కొము రెల్లి, అడప శ్రీని వాస్, తోట శ్రీనివాస్, మాడ మధుకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.



# కోళ్లమద్దిలో పశువుల కొట్టం దగ్ధం

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలంలోని కొలమద్ది గ్రామంలో ఆదివారం పశువుల కొట్టం కాలిపోయింది. గ్రామానికి చెందిన పిట్ల బాలరాజు పశువుల కొట్టానికి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. ప్రమాదంలో వ్యవసాయ పరికరాలతో పాటు, పశువుల గడ్డివాము, ద్విచక్ర వాహనం పూర్తిగా కాలిపోయాయి. రెండు దూడలకు మంటలు వ్యాప్తి చెందగా ఒక దూడ ప్రాణాపాయస్థితిలో ఉంది. సుమారు రూ. 2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు బాల రాజు కోరారు.



# మహాశివరాత్రి సందర్భంగా వృద్ధులు, దివ్యాంగులకు పండ్ల పంపిణీ

**సూర్య కరీంనగర్**




మహాశివరాత్రి పర్వది నాన్ని పురస్కరించుకొని వృద్ధులు, దివ్యాంగులకు పండ్ల పంపిణీ చేయడం ఆనందదాయకమని తెలంగాణ స్టేట్ రెడ్డి యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కోమటిరెడ్డి అశోక్ రెడ్డి తెలిపారు.ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కార్ఖానా గడ్డలో ఉన్న ప్రభుత్వ వయోవృద్ధుల మరియు దివ్యాం గుల వసతి గృహంలో నివసిస్తున్న వారికి పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ, మహాశివరాత్రి సందర్భంగా పరమశివుని దర్శించుకోవడంతో పాటు పేదలకు సేవ చేయా లనే ఉద్దేశంతో సుమారు 70 మందికి వివిధ రకాల పండ్లను అందజేశా మని చెప్పారు. ఆ పరమశివుని దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండి అందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.రెడ్డి యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రాను న్న రోజుల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ రెడ్డి యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కోమ టిరెడ్డి అశోక్ రెడ్డి, కోమటిరెడ్డి ఆధ్యారెడ్డి, కోమటిరెడ్డి జితేందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలను కాపాడిన లేక్ పోలీస్ హోంగార్డ్

**సూర్య కరీంనగర్**

కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు యత్నించిన యువకుడిని కరీంనగర్ లేక్ పోలీస్ అవుట్‌పోస్ట్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి కాపాడారు. చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ గ్రామానికి చెందిన సాంబారి మధు (25), తండ్రి బాబు, వృత్తిరీత్యా ఫుడ్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తు న్నాడు. కుటుంబ సమస్యల కారణంగా మనస్తాపానికి గురైన మధు, నిన్న రాత్రి లోయర్ మానేరు డ్యామ్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు.ఈ విషయాన్ని గమనించిన అతని కుటుంబ సభ్యులు వెంటనే డయల్ 100కు సమాచారం అందించారు. కంట్రోల్ రూమ్ నుండి సమాచారం అందుకున్న వెంటనే డ్యూటీలో ఉన్న లేక్ పోలీస్ అవుట్‌పోస్ట్ హోంగార్డ్ ఎం. నారాయణ (HG 377) అత్యంత అప్రమత్తంగా వ్యవహ రించారు. డ్యామ్‌పై గాలింపు చేపట్టి, ఆత్మహత్యకు యత్నిస్తున్న మధును అడ్డుకుని సురక్షితంగా కాపాడారు. అనంతరం బాధితుడికి లేక్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు కుటుంబాలను రోడ్డున పడేస్తాయని హితవు పలికారు. అనంతరం మధును అతని బావకు సురక్షితంగా అప్పగించారు.సకాలంలో స్పందించి ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన హోంగార్డ్ నారాయణను పోలీసు ఉన్నతాధికా రులు మరియు స్థానికులు అభినందించారు.



# వాహనాల దొంగతనాలతో ప్రజల ఆందోళన

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో గత కొన్ని రోజులుగా వరుసగా వాహనాల దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. హుజురాబాద్ పట్టణంలో వివిధ వాడల్లో ఇంటి ముందు పార్కు చేసి ఉంటున్న ద్విచక్ర వాహనాలను తరచూ దొంగలు చోరీ చేస్తున్నారు. విద్యానగర్ లో ఒకరి ఇంటి ముందు నిలిపిన మోటార్ సైకిల్ ను నిన్న రాత్రి ఎత్తుకెళ్లగా అది సిసి కెమెరాలో రికార్డు అయింది. పలు వీధుల్లో ఇంటి ముందు పార్కు చేసి ఉన్న వాహనాలను ఎత్తుకెళ్తున్నారు. గతంలో హుజురాబాద్ పట్టణంలో విరాళాలతో సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. కానీ వాటి నిర్వహణ లోపం వల్ల అవి పని చేయకుండా ఉన్నాయి. దీంతో దొంగతనాలు పెరిగిపోయాయి. రాత్రి వేళల్లో పోలీసులు గస్తీలు తిరిగితే దొంగతనాలు జరిగే అవకాశం ఉండదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పట్టణంలో వరుసగా దొంగతనాలు జరుగుతుండడంతో పోలీసులు దీనిని తీవ్రంగా పరిగణించి గస్తీ పెంచాలని ప్రజలు కోరుతున్నారు. వాహనాల దొంగలతో పాటు వ్యవసాయ బావుల వద్ద నుండి మోటార్ల పైపుల దొంగతనాలు కూడా జరుగుతుండడంతో ప్రజలు మరింత భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు గస్తీ పెంచితేనే ప్రజలకు మనశ్శాంతి ఉంటుందని అంటున్నారు.

# శివనామస్మరణతో పులకించిన ఎల్ఎండి కాలనీ



**సూర్య, తిమ్మాపూర్**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎల్ఎండి కాలనీలోని ప్రసిద్ధ శ్రీ మృత్యుంజయ మహా దేవాలయం శివనామస్మరణతో మారుమో గింది. ఆదివారం వేకువజాము నుండే స్వామివా రికి మహాభిషేక కార్యక్రమాలు అత్యంత వైభవం గా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున ప్రారంభమైన ఈ విశేష పూజలు సాయంత్రం వరకు నిరంతరాయంగా కొనసాగాయి. కరీం నగర్ జిల్లా నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి, బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు తమ మొక్కులు తీర్చు కుంటూ స్వామివారికి పాలాభిషేకాలు నిర్వహిం చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ చైర్మన్ చల్ల మోహన్ రెడ్డి, ప్రధాన కార్య దర్శి సంగెం లక్ష్మణరావు, ఆర్థిక కార్యదర్శులు బాలకిషన్ రావు, బట్టు కరుణాకర్, వెంకటాచారి మరియు కమిటీ సభ్యులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. తాగునీరు, ప్రసాదం మరియు క్యూ లైన్ల నిర్వహణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ప్రముఖులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర టీఎన్జీవో అధ్యక్షుడు మారం జగదీశ్వర్, కరీంనగర్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ పొన్నాల సంపత్, మాజీ ఎంపీపీ వనిత దేవేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘము అధ్యక్షుడు ఖాలి చరణ్, ప్రధాన కార్యదర్శి అరవింద్ రెడ్డి, ఎస్ఈ శ్రీనివాస్ గుప్తా,మిట్టపల్లి రమేష్, పశు





సంవర్ధక శాఖ అధికారులు లింగారెడ్డి, వేణుగో పాలరావు, వినోద్, సురేందర్ రెడ్డి, శ్రవణ్, మౌనిక, భారతి, ఎలక్ట్రిసిటీ సిజిఎం మాధవ రావు, ఉద్యోగ సంఘ నాయకులు మామిడి రమేష్, పోలు కిషన్, గంగాపు రమేష్, గూడ ప్రభాకర్ రెడ్డి,ఒంటెల రవీందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వరరావు, రామస్వామి, బుర్ర రాజయ్య, ధనలక్ష్మి, వీణ, చంద్రకళ, గిరిజా సుహాసిని మహిళా మండలి సభ్యులు సమత, విజయ పరమేశ్వరి ఈ వేడుకల్లో భాగస్వాముల య్యారు. ఆలయ ప్రాంగణం భక్తుల కోలాహలం, మృత్యుంజయ మంత్రోచ్చారణలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# కరీంనగర్‌లో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ లేదు

## - వేములవాడలో మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు - కరీంనగర్ మేయర్ ఎన్నికపై రాజకీయ చర్చ

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

వేములవాడలో మంత్రి పొన్నం ప్రభాకర్ కరీం నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికల నేపథ్యంలో కీలక వ్యాఖ్యలు చేశారు. నిజామా బాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిస్థితిని ఉదా హరణగా ప్రస్తావిస్తూ, కరీంనగర్‌లో కూడా బీజేపీకి స్పష్టమైన మెజారిటీ లేదని అన్నారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో మొత్తం 60 సీట్లు ఉండగా, బీజేపీకి 28 సీట్లు మాత్రమే వచ్చాయని గుర్తుచేశారు. అక్కడ పార్లమెంట్ సభ్యుడు మెజా రిటీ లేదని ప్రకటించి ప్రతిపక్షంలో కూర్చుంటా మని చెప్పారని పేర్కొన్నారు. అదే తరహా పరిస్థితి కరీంనగర్‌లోనూ ఉందని మంత్రి అభిప్రాయ పడ్డారు.కరీంనగర్ కార్పొరేషన్‌లో మొత్తం 69 మంది సభ్యుల బలం ఉండగా, బీజేపీకి 30 మంది మాత్రమే ఉన్నారని చెప్పారు. అయినప్ప టికీ మేయర్ పదవి తమదేనని ప్రకటించడం రాజకీయ ప్రకటనగా మాత్రమే చూడాలన్నారు. ఇతర పార్టీలకూ తమ తమ వ్యూహాలు ఉంటా



యని వ్యాఖ్యానించారు.గతంలో తమ పార్టీ 13 సీట్లు గెలిచినా కరీంనగర్‌లో మేయర్ పదవి చేపట్టిన విషయాన్ని గుర్తుచేసిన మంత్రి, ప్రస్తు తం కూడా అన్ని రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య విధానంలోనే ముందుకు సాగుతాయని తెలిపారు. ముఖ్యమంత్రి లేదా మంత్రుల జోక్యం లేకుండా స్థానిక ప్రజా ప్రతినిధులే తమ నిర్ణయాలు తీసుకుంటారని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో ఎవరికీ వ్యతిరేకంగా వ్యవహరించే ఉద్దేశం లేద ని, బీజేపీ నుంచి గెలిచిన 30 మంది కార్పొరే టర్లకు, మిగతా సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసి కరీంనగర్ అభివృద్ధి దిశగా పనిచేసే పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని కోరారు.ఉత్తర తెలంగాణలో కీలకమైన కార్పొ రేషన్‌గా ఉన్న కరీంనగర్ అభివృద్ధికి జిల్లా మంత్రిగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.మెజారిటీ ఉన్నవారే మేయర్ పదవి చేపట్టాలని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక జరగాలని మంత్రి అన్నారు. ఇండిపెండెంట్ల మద్దతు అంశంపై కూడా రాజకీయాల్లో పొత్తులు సహజమని వ్యాఖ్యానించారు. ఈ నెల 16న పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలని పేర్కొన్నా రు. ఎన్నికల అనంతరం క్యాంప్ రాజకీయాలపై వస్తున్న వార్తలను కూడా మంత్రి ఖండిస్తూ, కొత్తగా ఎలాంటి క్యాంపులు ఏర్పాటు చేయలేదని స్పష్టం చేశారు.మొత్తంగా, కరీంనగర్ మేయర్ ఎన్నిక ప్రజాస్వామ్య ప్రక్రియలోనే జరిగి, పట్టణ అభివృద్ధికి దోహదపడే నాయకత్వం రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

# నర్సింగాపూర్ శివాలయంలో అర్ధ శతాబ్ది వేడుకలు

## - 51వ ఏట అడుగుపెట్టిన ఉమామహేశ్వర క్షేత్రం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామం లో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవ స్థానం అరుదైన మైలురాయిని చేరుకుంది. 1976లో ప్రతిష్ఠితమైన ఈ ఆలయం శనివా రంతో 50 ఏళ్ల (అర్ధ శతాబ్ది) పూర్తి చేసుకుని, వైభవంగా 51వ సంవత్సరంలోకి అడుగు పెట్టిం ది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఆల య కమిటీ ఆధ్వర్యంలో స్వర్ణోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఉమామహేశ్వరుల కల్యా ణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించను న్నారు. గత 50 ఏళ్లుగా భక్తుల కొంగుబంగా రంగా వెలుగొందుతున్న ఈ ఆలయ ఆధ్యాత్మిక ప్రస్థానం గ్రామ ప్రజలకు గర్వకారణమని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక వేడుకల్లో నర్సింగాపూర్ గ్రామ స్థులతో పాటు మండలంలోని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటా క్షాలకు పాత్రులు కావాలని కోరారు.

**- వీణవంకలో శివరాత్రి సందర్భంగా**

**300 జంటలతో సామూహిక రుద్రాభిషేకాలు**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వీణవంక మండల కేంద్రంలోని శివాలయం భక్తులతో పోటెత్తింది. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ సందర్భంగా సుమారు 300 మంది దంపతులు సామూహిక రుద్రాభిషేకాల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**- మజ్జిగ పంపిణీ...**

భక్తుల సౌకర్యార్థం అంబుజా సిమెంట్స్ సహకా రంతో శ్రీ వెంకటరమణ ఎలక్ట్రికల్స్ అధినేత కాసనగొట్టు రాజశేఖర్ ఆధ్వర్యంలో సుమారు 2000 మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఏటా నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని భక్తులు అభినందించారు.



# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**సూర్య, కరీంనగర్**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆది వారం శివ భక్త మార్కండేయ దేవాలయం, దేవ ృళ్ళపురి నందు ప్రాతఃకా లంలో నిత్య పూజ, విఘ్నేశ్వర పూజ తదుపరి శివాభిషేకము అంగరంగ వైభవముగా నిర్వహించడం జరిగింది.సాయంత్రం నుండి శివ లింగానికి విశేషాలంకరణ, దీపాలంకరణ, భరుసలు, కీర్తనలతో స్వామి వారికి విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలన్ని శివ భక్త మార్కం డేయ దేవాలయ సంక్షేమ ట్రస్టు అధ్యక్షులు చిలుక నర్సప్ప ఆధ్వర్యంలో, భక్తులతో పాటు నిర్వహించడం జరిగినది.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య, కరీంనగర్**



మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కార్పోరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలతో పాటు ఎన్నికల కోడ్ అమలునేపథ్యంలో కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. అధికారులు అందరూ ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

# లైఫ్ లైన్ ఆసుపత్రి డా. ప్రదీప్ కుమార్‌కు అంతర్జాతీయ ఫెలోషిప్‌లు

**సూర్య, కరీంనగర్**





ముంబైలో జరిగిన IAGES-ELSA కార్యక్రమంలో లైఫ్ లైన్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ ప్రదీప్ కుమార్ రెండు ప్రతిష్టా త్మక ఫెలోషిప్‌లు అందుకున్నా రు. అధునాతన లాపరోస్కోపిక్ రోబోటిక్ శస్త్రచికిత్సల్లో ప్రతిభ కనబరిచినందుకు FALS Robotics-Fellowship in Advanced Laparoscopic Surgery in Robo tics, అలాగే బేరియాట్రిక్ శస్త్రచికిత్సల్లో నైపుణ్యానికి గుర్తింపుగా FALS Bariatrics - Fellowship in Advanced Laparoscopic Sur gery in Bariatrics ఫెలోషిప్‌లు ప్రదానం చేశారు.ఈ అరుదైన గుర్తిం పు ద్వారా డా. ప్రదీప్ కుమార్ వైద్య రంగంలో తన ప్రతిభను మరోకసారి చాటుకున్నారు. ఈ సందర్భంగా సహచర వైద్యులు, సిబ్బంది మరియు శ్రేయోభిలాషులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# శివాలయాలలో ఘనంగా శివరాత్రి వేడుకలు

**సూర్య, కొత్తపల్లి**

కొత్తపల్లి మండలంలోని పలు గ్రామాలలోని శివాలయాలలో ఘనంగా శివరాత్రి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆలయాలలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై ముక్కులు తీర్చుకున్నారు.

# భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని ఆదివారం ప్రజలు భక్తిశ్రద్ధలతో పరమేశ్వరున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మహా శివరాత్రి వేడుకలను జరుపుకుంటున్నారు. హుజు రాబాద్ పట్టణంలోని ప్రతాపవాద శివాలయం, శ్రీ భీమేశ్వర శివాలయం, కందుగుల గ్రామం లోని ఆంజనేయ స్వామి ఆలయం, చెల్పూర్‌లోని శివాలయం, సిర్సపల్లిలోని శివాలయంలలో శివరాత్రి పండుగ సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయగా భక్తులు శివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుజురాబాద్ ప్రతాప వాద శివాలయంలో దేవాలయ కమిటీ శివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లతో పాటు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఉదయం నుండి అర్ధరాత్రి వరకు అనేక కార్యక్రమాలను నిర్వహించారు. రాత్రి 10.30గంటల తర్వాత లింగోద్భవ కార్యక్రమం నిర్వహించారు. సిర్స పల్లిలో, చెల్పూర్‌లో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేకంగా శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. పలు వురు భక్తులు పరమశివుడికి ఉపవాసం ఉండి జాగరణ చేశారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన భజన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

# మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి

**సూర్య కరీంనగర్**

నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికకు తగిన ఏర్పాట్లు చేయాలని ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులను కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పాలకవర్గం ఎన్నిక, ప్రమాణ స్వీకారం నేపథ్యంలో నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఆదివారం రోజు సమీక్షా సమావేశం జరిగింది. కమీషనర్ అధికారులకు పలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... నూతనంగా ఎన్నికైన అభ్యర్థుల ప్రమాణ స్వీకారం, మేయర్ డిప్యూటీ మేయర్ ఎన్నిక సంధర్భంగా సోమవారం రోజు వరకు పౌర సేవలను మధ్యాహ్నం వరకు నిలిపివేయడం జరిగిందని తెలిపారు. సంబంధిత కార్యక్రమాల నేపథ్యంలో ప్రజలకు నగరపాలక సంస్థ లోకి అనుమతి లేదన్నారు. ఆస్తిపన్ను చెల్లింపు చేయాలనుకునే వారు ఆన్ లైన్ సేవలను సద్వినియోగం చేస్కోవాలన్నారు. సోమవారం రోజు నగరపాలక సంస్థ కు నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ పరోక్ష ఎన్నిక భారీ బంధోబస్తు మధ్య కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం నగరపాలక సంస్థ లో ప్రమాణ స్వీకార ప్రక్రియ ఉదయం 10:30 గంటల 12:30 గంటల వరకు కొనసాగు తుందని తెలిపారు. ఉదయమే నగరపాలక సంస్థ ప్రధాన ద్వారం వద్ద నూతన సభ్యులకు పాసులు జారీ చేయడం జరుగు తుందని తెలిపారు. ఆల్ఫా బెటికల్ ఆర్డర్ ప్రకా రం అభ్యర్థుల ప్రమాణ స్వీకారం చేయించడం జరుగుతుందని తెలిపారు. తదనంతరం సమావేశ మందిరంలో 12:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు పాలకవర్గ సభ్యుల చే మేయర్, డిప్యూటీ మేయర్ ల పరోక్ష ఎన్నిక కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాలు, నియమ నిబంధనల ప్రకారం మేయర్, డిప్యూటీ మేయర్ పరోక్ష ఎన్నికను వెబ్ కాస్టింగ్, నిఘా నేత్రాల ఆధీనంలో కొనసాగుతుందని... ప్రతిది రికార్డు చేయడం జరుగుతుందని తెలిపారు. పరోక్ష ఎన్నిక కు సరైన కోరం లేకుంటే కార్య క్రమాన్ని పోస్ట్ పోన్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల కార్యక్రమాలకు నగరపాలక సంస్థ అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో పని చేసే ఉద్యోగ సిబ్బంది ఎవరు కార్యాలయం కు రావాలి... ఎవరు రాకుడదు అనే విషయాన్ని సంబంధిత సెక్షన్ ఇంచార్జ్ లు మెసేజ్ ద్వారా తెలుపడం జరుగు తుందని అన్నారు. ఎవరైతే కార్యాల యంకు రావాల్సి ఉందో వారు తప్పక విధులకు హాజరు కావాలన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక మీడియా పాయింట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని... మీడియా పాయింట్ లో సంబంధిత కార్యక్రమా లకు సంబంధించి లైవ్ స్క్రీన్ ఏర్పాటు చేశామన్నారు. ప్రమాణ స్వీకారం, పరోక్ష ఎన్నిక భారీ పోలీస్ బంధోబస్తు మధ్య కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశం లో అధికారులు, పాల్గొన్నారు.





# నేడు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక

## -మ్యాజిక్ ఫిగర్ కు దాటి 50 మంది కార్పొరేటర్లతో కాంగ్రెస్ -మేయర్ గా మహంకాళి స్వామి పేరే ప్రధానంగా వినిపిస్తోంది!

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నగర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 60 డివిజన్ లలో పోటీ చేయగా 38 డివిజన్ లలో గెలుపొందింది. మేయర్ ఎన్నికకు కావలసిన 31 సీట్ల మ్యాజిక్ ఫిగర్ ను సులభంగా దాటి 38 సాధించడంతో ఇతర పార్టీలకు సంబంధించిన పలువురు కార్పొరేటర్లు వద్దు అన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీ వద్ద 50 మంది కార్పొరేటర్లు ఉండడంతో మేయర్ ఎన్నిక కు ఎటువంటి అడ్డంకులు లేవు. రామగుండం కారు మేయర్ ఎస్సీ రిజర్వ్ కావడంతో 46వ డివిజన్ నుంచి గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహంకాళి స్వామి తో పాటు ఇద్దరు ముగ్గురు మేయర్ పీఠంపై ఆసక్తి చూపిస్తున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే రాజ్




ఠాకూర్ కు అత్యంత విధేయుడిగా గుర్తింపు పొందిన మహంకాళి స్వామి పేరు మేయర్ పదవికి ప్రధానంగా వినిపిస్తోంది. పార్టీ అంతర్గత చర్చలు, స్థానిక సమీకరణాలు అన్ని కలిసి మహంకాళి స్వామి వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు బలమైన మద్దతుగా నిలిచిన మహంకాళి స్వామి, కార్పొరేటర్లతో సమన్వయం సాధించడంలో కీలక పాత్ర పోషించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో విధేయతకు గుర్తింపుగా మేయర్ పదవి ఇవ్వాలని నాయకత్వం భావిస్తోంది. కార్పొరేషన్‌లో మెజారిటీ బలం దృష్ట్యా మహంకాళి స్వామి ఎన్నిక దాదాపు ఖరారైందనే ప్రచారం జోరుగా సాగుతోంది. అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉన్నప్పటికీ, నగర రాజకీయ వర్గాల్లో మాత్రం "విధేయతకు పట్టం కట్టినట్లే" అన్న వ్యాఖ్యలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం 11 గంటలకు జిల్లా పరిషత్ సీఈఓ అధ్యక్షతన ఇక్కడి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించే సమావేశంలో ముందుగా కార్పొరేటర్లుగా ఎన్నికైన వారు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆ తదుపరి 12:30 నిమిషాలకు మేయర్ ఎన్నిక, తదుపరి డిప్యూటీ మేయర్ ఎన్నిక ఉంటుందని అధికార వర్గాలు వెల్లడించాయి. మేయర్ ఎన్నిక సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఉన్నతాధికారి తెలిపారు.

# నేడే జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ఎన్నిక..

## - ఎన్నిక సజావుగా జరిగేనా - సమావేశం వాయిదా పడేనా..?

**.సూర్య జమ్మికుంట 0.1**

ఈనెల 11న జరిగిన జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం ప్రకటించారు 30 వార్డులు ఉన్న పట్టణంలో చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు పొందడానికి ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు సంపూర్ణ మెజార్టీ లభించలేదు కాంగ్రెస్ పది వార్డుల్లో బిఆర్ఎస్ 12 వార్డుల్లో బిజెపి నాలుగు వార్డుల్లో ఇతరులు నాలుగు వార్డుల్లో విజయం సాధించారు చైర్మన్ పదవి దక్కాలంటే మెజార్టీ 16 స్థానాలు అవసరం కాగా ఏ పార్టీకి మెజార్టీ రాకపోవడంతో అటు కాంగ్రెస్ ఇటు బిఆర్ఎస్ బీజేపీ పార్టీలు గెలిచిన తమ సభ్యులు చెజారి పోకుండా క్యాంపులు ఏర్పాటు చేసి మెజార్టీ స్థానాల సాధన కోసం తమ శక్తి యుక్తులను కేంద్రీకరించాయి బిఆర్ఎస్ నుండి ఒక కౌన్సిలర్




కాంగ్రెస్ గూటి కి చేరగా ముగ్గురు ఇండిపెండెంట్లు ఒక ఫార్వర్డ్ బ్లాక్ తో కూడిన కాంగ్రెస్ శిబిరంలో సంఖ్య 15 కు చేరుకుంది అదే సమయంలో 11 మంది బిఆర్ఎస్ సభ్యుల శిబిరం తో పాటు బిజెపి సభ్యులు తమకే మద్దతు ఇస్తారన్న విశ్వాసంతో 15 మంది మెజార్టీ తమకే ఉంది అన్న ధీమాతో బి ఆర్ ఎస్ పార్టీ ఉన్నట్టు సమాచారం రెండు వైపులా మెజార్టీ లేకపోవడంతో ఒక పార్టీ శిబిరం నుండి మరో పార్టీ శిబిరానికి మెజారిటీ కి అవసరమైన సంఖ్యలో కౌన్సిలర్లను ఆకర్షించడానికి ముఖ్య నాయకులు రెండు వైపులా విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది సభ్యులంతా క్యాంపులో ఉండి ఫోన్లలో కూడా అందుబాటులో లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులతో సంప్రదింపులు ప్రలోభాలు బేరసారాలు నడుస్తున్నట్లు సమాచారం అయితే రెండు వైపులా మెజార్టీ స్థానాలకు చేరువ కాకపోతే సోమవారం జరిగే సమావేశానికి రెండు వైపులా సభ్యులు గైర్హాజరయ్యే సూచనలు కనబడుతున్నాయి నిబంధనల ప్రకారం 21 మంది సభ్యుల కోరం ఉంటేనే సమావేశం ఏర్పాటు చేసే అవకాశం ఉండడంతో ఆ మేరకు సభ్యులు రాకపోతే సమావేశం వాయిదా పడే అవకాశం కూడా మరో కోణంలో కనబడుతుంది.

# సూదిపై శివయ్య నాగుపాము విగ్రహం తయారు

## - సూక్ష్మ కళాకారుని ప్రతిభ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాణి నగర్ కు చెందిన చెందిన ప్రముఖ సూక్ష్మ కళాకారుడు గౌరవ డాక్టరేట్ గ్రహీత డా.గుర్రం దయాకర్ ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది భక్తులు శివరాత్రి జరుపుకుంటున్న సందర్భంగా పంపకాల సూది పై నాగుపాము పడిగే నీడలో కూర్చుని ఆశీర్వదిస్తున్నట్లు శివయ్య విగ్రహం రూపొందించడం జరిగింది. రూపొందించ డానికి వాడిన మెటీరియల్స్ పంపకాల సూరి నైలాన్. పెన్సిల్ కలర్స్ వాడడం జరిగినది. ఇలాంటి అద్భుతమైన విగ్రహాలను తయారు చేయుటకు 10 గంటల సమయం పట్టిందని దయాకర్ తెలిపారు.






# "నేడు పాలకవర్గం కొలువు"

## - పెద్దపల్లి మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు సభ్యుల ప్రమాణ స్వీకారం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికల్లో పెద్దపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యం సాధించింది. మొత్తం వార్డుల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ 27 స్థానాలను కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ ఒక్క సీటు, బీజేపీ ఒక్క సీటు గెలుచుకున్నాయి. అదే సమయంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఐదు స్థానాలు దక్కించుకోగా, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. ఈ ఫలితాలతో అధికార కాంగ్రెస్ పార్టీ మ్యాజిక్ ఫిగర్‌ను దాటడంతో మున్సిపాలిటీలో పాలకవర్గం ఏర్పాటు దాదాపు ఖరారైనట్లే అయ్యింది. ఫలితాలు వెలువడిన వెంటనే పార్టీ అధిష్టానం అప్రమత్తమై, గెలుపొందిన కాంగ్రెస్ కౌన్సిలర్లను క్యాంపుకు తరలించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎలాంటి అనూహ్య పరిణామాలకు అవకాశం ఇవ్వకుండా వ్యూహాత్మకంగా ముందడుగు వేసినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే ఈ క్యాంపుకు స్వతంత్రంగా గెలుపొందిన ఒక అభ్యర్థి కూడా తరలి వెళ్ళినట్లు తెలుస్తుంది.పార్టీలో అంతర్గత సంప్రదింపులు, సీనియారిటీ, సామాజిక సమీకరణలు, స్థానిక రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని పెద్దపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిగా నూగిళ్ల మల్లయ్య పేరును ఖరారు చేసినట్లు సమాచారం. వైస్ చైర్మన్ అభ్యర్థిగా మైనార్టీ వర్గానికి కేటాయించనున్నట్లు తెలుస్తుంది.పార్టీ అధిష్ఠానం తీసుకున్న ఈ నిర్ణయంపై కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజారిటీ ఉన్నప్పటికీ, ప్రతిపక్షాలు మాత్రం రాజకీయంగా కళ్లెత్తి ఉన్నాయని తెలుస్తోంది. ముఖ్యంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఐదు సీట్లు సాధించడంతో పట్టణ రాజకీయాల్లో కొత్త సమీకరణలకు అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు స్వతంత్ర కౌన్సిలర్లు ఎవరి వైపు మొగ్గు చూపుతారన్న అంశంపై కూడా ఆసక్తి నెలకొంది. మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటు అనంతరం పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, డ్రైనేజీ వంటి సమస్యలపై దృష్టి సారిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. పట్టణ ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పును గౌరవిస్తూ, అభివృద్ధి పాలన అందించడమే తమ లక్ష్యమని పార్టీ నాయకత్వం వివరించింది. ఈ నేపథ్యంలో నేడు జరగనున్న చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం రాజకీయంగా మరింత ప్రాధాన్యత సంతరించుకోనుంది.


# అంగరంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణ వైభోగం

**సూర్య, జూలపల్లి**

మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీపార్వతి రాజరాజేశ్వర స్వామి దివ్య కళ్యాణం ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. వరుడు శ్రీరాజరాజేశ్వర స్వామి,వధువు పార్వతి దేవి అమ్మవారిని మేళా తాళలలో కళ్యాణ వేదిక వద్ద వరకు ఎదుర్కున్నారు.వరుడు తరుపున కొందరు, వధువు తరుపున కొందరు పెళ్లి పెద్దలుగా వ్యవహరించారు. కన్యాదాతలుగా ఆలయ అర్చకులు ఉద్దండ నవీన్ కుమార్,శ్రావణిలు వ్యవహరించారు. వేద పండితులు పొలాస సాయికుమార్,ఉమ్మడి శివకుమార్ వేద మంత్రోచ్చరణలు,మేళ తాళాలతో అభిజిత్ లగ్నమూహూర్తమున ఉదయం 11:45 నిమిషాల నుండి 1.50 నిమిషాల వరకు స్వామి వారి కళ్యాణ క్రతువు ఘనంగా జరిపించగా అశేష భక్తులతో ఆలయ ప్రాంగణం క్రిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా వేద పండితులు పొలాస సాయికుమార్ శివ పార్వతుల కళ్యాణం ఘట్టం గురించి వివరిస్తూ హిందూ పురాణాల ప్రకారం పరమశివుడు--పార్వతి దేవి కలయిక విశ్వ సమతుల్యతకు ప్రతీకగా వివరించారు.ఈ దివ్య వివాహ ఘట్టం భక్తి, సహనం, ఆధ్యాత్మిక



సంకల్పానికి ప్రతీక పురాణ కథనాల ప్రకారం,శివుడి తొలి భార్య సతి దక్ష యజ్ఞంలో అవమానం భరించలేక ఆత్మాహుతి చేసుకున్న తర్వాత శివుడు లోకవ్యవహారాల నుంచి వైదొలిగి కైలాసంలో ధ్యానంలో మునిగిపోయాడు. అనంతరం సతి పార్వతిగా హిమవంతుడు-మేన దంపతులకు జన్మించింది. చిన్ననాటి నుంచే పార్వతికి శివుడిపై భక్తి, ఆకర్షణ పెంచుకున్నదని, తారకాసురుడు అనే రాక్షసుడు వరప్రభావంతో లోకాలకు భయం కలిగించిన సమయంలో,అతన్ని శివుడి కుమారుడే సంహరించగలడని దేవతలు గ్రహించి శివుడు--పార్వతి కలయిక అవసరమని భావించారు.పార్వతి శివుడిని పొందేందుకు కఠోర తపస్సు చేయగా ఆమె భక్తిని పరీక్షించేందుకు శివుడు వృద్ధ బ్రాహ్మణుడి రూపంలో ప్రత్యక్షమై ఎన్నో పరీక్షలు పెట్టిన



చివరకు ఆమె అచంచల సంకల్పాన్ని అంగీకరించినట్లు తెలిపారు. దేవతల అభ్యర్థన మేరకు కామదేవుడు శివుడి ధ్యానాన్ని భంగం చేయడానికి ప్రయత్నించగా, శివుడి కోపానికి గురై భస్మమయ్యాడని అనంతరం పరిస్థితులను గ్రహించిన శివుడు పార్వతిని శక్తిగా అంగీకరించి వివాహం చేసుకున్న రోజే మహాశివరాత్రి లోకకళ్యాణార్థం ప్రతి సంవత్సరం మహాశివరాత్రిన పార్వతి పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ ప్రధాన కర్త నల్ల మనోహర్ రెడ్డి,సర్పంచ్ పారకుల అనూష,ఆలయ చైర్మన్ పొట్టాల మల్లేశం, మాజీ సర్పంచ్ కొంజర్ల వెంకటయ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారకుల అనిల్,బెజ్జంకి రమేష్, సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి,కొండ రాంప్రసాద్,మడ్డపల్లి శ్రీనివాస్,గుమ్మడి రాజిరెడ్డి, బండి స్వామి,వార్డు సభ్యులు,వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు,భక్తులు పాల్గొన్నారు.



# శివాలయ రహదారికి మహర్దశ..

## - ట్రాక్టర్ యజమానుల నిస్వార్థ సేవకు కమిటీ సన్మానం - శివాలయ దారికి సొంత ఖర్చుతో మరమ్మతులు

**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమానులు మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలోని శివాలయానికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయమై, భక్తుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిన విషయాన్ని గమనించిన పలువురు ట్రాక్టర్ యజమానులు 'మేమున్నామంటూ' స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.గ్రామానికి చెందిన బోనాల సంపత్, మద్ది కుమార్, బత్తిని అనిల్, పత్రి రవి, కండె ఎల్లయ్య, పాశం వెంకటేష్, కీసర చందు, పాశం రాజ కొమురయ్య, పత్రి మహేష్ తమ సొంత



ఖర్చులతో, ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించి రహదారిపై ఉన్న గుంతలను పూడ్చి చదును చేశారు.వారు చేసిన ఈ నిస్వార్థ సేవను గుర్తించిన శివాలయ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఆలయ ప్రాంగణంలో ట్రాక్టర్ యజమానులను శాలువతో ఘనంగా సన్మానించారు.ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా, భక్తుల ప్రయాణం సులభతరం చేసేందుకు వారు పడ్డ శ్రమను గ్రామస్తులు కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతతో స్పందించి రహదారిని బాగు చేసిన ట్రాక్టర్ యజమానులు అందరికీ ఆదర్శప్రాయులని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని వారు కోరారు. ట్రాక్టర్ యజమానుల చొరవపై భక్తులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గోదావరి స్నానానికివెళ్లే భక్తులకు అల్పాహార వితరణ

**సూర్య, మంథని**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంథని బస్ డిపో సమీపంలో పవిత్ర గోదావరి స్నానానికి వెళ్లే భక్తుల కోసం ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, 10వ వార్డు కౌన్సిలర్ పెంటరి రాజు, పెరుగు తేజ, మారుతి గౌడ్ వారి బృందం అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, 11వ వార్డు కౌన్సిలర్ ఓడ్నాల శ్రీనివాస్, ముష్కుల సహేందర్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, జిల్లా ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్, జిల్లా మీడియా ఇంచార్జీ అరెల్లి కిరణ్ లు మాట్లాడుతూ ముందుగా మంథని నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ యూత్ అధ్యక్షులు పెంటరి రాజు, వారి బృందం గత మూడు సంవత్సరాలగా అల్పాహార వితరణ చేస్తున్న వారిని అభినందించారు. ఆ పరమశివుని ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరు సుఖ సంతోషాలతో పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరారు. మంత్రి శ్రీధర్ బాబు మంథని ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికిఎంతో కృషి చేస్తున్నారని వారికి ఆ పరమశివుని ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో 13 సీట్లగాను 11 మంది సభ్యులను గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధి ప్రదాతకు బహుమతి ఇవ్వడం



జరిగిందన్నారు. రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కూడా ఇదే విధంగా ప్రజలు వారందరిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నూకల కమల్, ఎల్లెంకి వంశీ, వేముల లక్ష్మి సమ్మయ్య, పట్టణ యూత్ కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు హుజురాబాద్ లో 163 సెక్షన్ అమలు

**సూర్య, హుజురాబాద్**

మున్సిపాలిటీ పాలకవర్గ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 16 నుండి 17 వరకు హుజురాబాద్ పట్టణంలో 163 సెక్షన్ అమలులో ఉంటుందనిహుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ అన్నారు. సోమవారం హుజురాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికల కార్యక్రమం ఉన్నందున సోమవారం ఉదయం నుండి మంగళవారం ఉదయం వరకు 163 సెక్షన్ అమలులో ఉంటుందని, నలుగురి కన్నా ఎక్కువ మంది గుమిగూడి ఉండరాదని, సభలు, సమావేశాలు అనుమతి లేకుండా నిర్వహించరాదని, ఊరేగింపులు సైతం చేయరాదని ఆయన తెలిపారు.

## సేవాలాల్' జయంతి వేడుకలు.. భారీ బైక్ ర్యాలీ

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండలంలోని బాబాయ్ చెరువు తండాలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఆదివారం



గిరిజనులు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సుధాకర్ ఆధ్వర్యంలో మహారాజ్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి నివాళులర్పించారు. అనంతరం గిరిజన యువకులు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ తండాలో సందడి నెలకొల్పింది. లంబాడీల జీవితాల్లో జ్ఞానజ్యోతిని వెలిగించిన ఆరాధ్య దైవం సేవాలాల్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిరిజనులకు తండావాసులు తదితరులు పాల్గొన్నారు

## అత్యంత వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలోని కళ్యాణ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శివపార్వతుల



కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజాము నుంచే భక్తులు ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు.స్వామివారి పల్లకి శోభాయాత్ర నిర్వహించారు. గ్రామంలోని పురవీధుల గుండా స్వామి వారిని డప్పుచప్పుల మధ్య స్వామివారిని పల్లకిలో ఊరేగించారు. భక్తులు మంగళహారతులతో స్వామివారిని ఆహ్వానించారు. స్వామివారికి మొక్కులు సమర్పించుకొని కొబ్బరికాయలు కొట్టారు.రాసి గుట్టకు వెళ్లే దారిలో వన లింగేశ్వర స్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పల్లకి సేవతో వచ్చి స్వామివారి చుట్టూ పల్లకితో భక్తులు ప్రదక్షిణలు చేశారు. అనంతరం స్వామివారికి మంగళ హారతులు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శివరాత్రి పర్వదిన వేడుకలు

**సూర్య, జమ్మికుంట**

మహాశివరాత్రి సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని పలు శివాలయాలలో భక్తుల సందడి నెలకొంది పట్టణంలోని బొమ్మల గుడి తో పాటు ఆబాది జమ్మికుంటలోని పురాతన మహాదేవాలయంలో



స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు ఉదయం నుండి స్వామివారికి అభిషేకాలు అర్చనలు జరిపారు పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి భక్తులకు క్యూ పద్ధతిలో దర్శనం కల్పించారు.

## తొక్కిసలాటలో 52 గొర్రెలు మృతి

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని సీతంపేట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళితే సీతంపేట గ్రామానికి చెందిన బక్కతట్ల రమేష్, బుద్ది రాజు, కుర్రె వీరయ్య,ఎలబోయిన ఐలయ్యలకు చెందిన సుమారు 600 గొర్రెలను తమ దినచర్యలో భాగంగా మేతకు తీసుకు వెళ్లి తిరిగి తీసుకు వచ్చే క్రమంలో కాలువ దాటే సమయంలో ప్రమాదవశాత్తు ఒకదానిపై ఒకటి పడిపోవడంతో తొక్కిసలాటకు గురై కాల్వలో పడి మునిగి సుమారు 52 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయని బాధితులు తెలిపారు. వీటిలోబక్కతట్ల రమేష్ కు చెందిన 14, బుద్ది రాజువి 8, కుర్రె వీరయ్యవి 25, ఎలబోయిన ఐలయ్యవి 5 గొర్రెలు ప్రమాదం బారిన పడి చనిపోయాయని, సుమారు 7 లక్షల వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# శివనామ స్మరణనే ముక్తికి మార్గం

## - దేవతలకు అత్యంత ప్రీతిపాత్రమైన రోజు శివరాత్రి

**సూర్య మంథని**

ఒక శివుడికే కాకుండా దేవతలకు కూడా అత్యంత ప్రీతిపాత్రమైన దినము శివరాత్రి పర్వదినం. అందుకే శివరాత్రి పర్వదినాన ప్రముఖ శైవ క్షేత్రాలన్నీ శివ నామ స్మరనతో మారుమోగుతాయి. మంథని పట్టణంలో ఎంతో ప్రాచుర్యం పొందిన శ్రీ ఓంకారేశ్వర, శ్రీ భిక్షేశ్వర, శ్రీ గౌతమేశ్వర, శ్రీ శీలేశ్వర - సిద్దేశ్వర స్వామి దేవాలయాలు ఆదివారం భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం 4 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పవిత్ర గోదావరి నది తీరంలో భక్తులు పుణ్య స్థానాన్ని ఆచరించారు. భక్తులు శివారాధనలో శివుని లింగరూపంలో పూజిస్తారు. ప్రతి లింగంలోనూ శివుని జ్యోతి స్వరూపం వెలుగుతుంది. వీటిలో ద్వాదశ జ్యోతిర్లింగాలు ప్రధానమైనవి. మహాశివరాత్రి పర్వదినాన శివాలయాల్లో భక్తుల భక్తిశ్రద్ధలతో శివుని దర్శించుకుని అభిషేకాలు, పూజలతో పరమశివుని ఆరాధించారు దేశంలోని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఈ విశిష్ట దినాన రోజంతా ప్రత్యేక పూజలు జరుపుతారు. రాత్రి కూడా దేవాలయాలు తెరిచే ఉంచుతారు . పూజలు, భజనలతో శివనామం మారుమోగుతుంటుంది. ఈ పర్వదినాన లింగాష్టకం, శివ పంచాక్షరి జపిస్తారు.



దీపారాధన చేసి, భక్తిప్రపత్తులతో రుద్రాభిషేకం చేస్తారు. శివపార్వతుల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. రోజంతా పరమేశ్వరుని ప్రార్థిస్తూ ఉపవాసం ఉండి రాత్రి జాగారం చేస్తారు. శివరాత్రి పర్వదినం రోజున ఉపవాసం ఉండడం, తెల్లవారే వరకు మెలుకువగా ఉండడం అంటే జాగారం. చేస్తే శివునికి అత్యంత ప్రీతిపాత్రులవుతారు.

**అసలు శివరాత్రి విశిష్టత ఏమిటి ?**

అమృతం కోసం దేవదానవులు క్షీరసాగర మథనం చేశారు. అప్పుడు అమృతం కంటే ముందు హాలాహలం పుట్టింది. హాలాహలాన్ని అలాగే విడిచిపెడితే అది ముల్లోకాలనూ దహించేసే ప్రమాదం ఉండటంతో దేవదానవులందరూ భయాందోళనకు గురవుతారు . హాలాహలం బారి నుంచి లోకాలను రక్షించాలంటూ మహాదేవుడైన శంకరుడిని శరణు వేడుతారు. లోక రక్షణ కోసం ఆ గరళాన్ని తానే మింగి, గొంతులో బంధించి అలా గరళ కంఠుడయ్యాడు. హాలాహల ప్రభావానికి శివుడి కంఠం కమిలి నీలంగా మారడంతో నీలకంఠుడిగా పేరుపొందాడు. గరళాన్ని గొంతులో బంధించడం వల్ల అది శివునిలో విపరీతమైన తాపాన్ని కలిగిస్తుంది. ఆ తాపాన్ని తగ్గించుకోవడానికి క్షీరసాగర మథనంలో పుట్టిన చంద్రుడిని తలపై ఉంచుకుంటాడు. నిరంతర తాపోపశమనం కోసం గంగను కూడా నెత్తిన పెట్టుకున్నాడు.అయినా శివుడిని హాలాహల తాపం ఇబ్బంది పెడుతూనే ఉంటుంది . అందుకే భక్తులు నిత్యం శివలింగానికి అభిషేకం చేస్తూ ఉంటారు. హాలాహలం మింగినప్పుడు దాని ప్రభావానికి శివుడు మూర్ఛిల్లుతాడు. ఆందోళన చెందిన దేవతలు శివుడికి మెలకువ వచ్చేంత వరకు జాగారం చేస్తారు. అందుకే ఏటా మాఘ బహుళ చతుర్దశి నాడు వచ్చే మహాశివరాత్రి రోజున భక్తులు ఉపవాసం ఉండి, జాగారం చేయడం అనాదిగా భక్తులు పాటిస్తున్నారు. జాగారం ఉన్న సమయంలో శివనామ సంకీర్తనతోనూ, జప ధ్యానాలతోనూ కాలక్షేపం చేస్తారు. ఇదంతా మహాశివరాత్రి పర్వదినానికి గల పౌరాణిక నేపథ్యం.

# భక్తజన సంద్రమైన బహుగుళ్ల పుణ్యక్షేత్రం

## - బహుగుళ్లను సందర్శించిన ఏసీపీ మడత రమేష్

**సూర్య ముత్తారం**

భక్తజన సంద్రమైన బహుగుళ్ల పుణ్యక్షేత్రం. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన కోనేరులు, నిరంతర జలధారల మధ్య కొలువైన ముత్తారం మండలం మచ్చపేట గ్రామ పంచాయతీ పరిధిలోని బహుగుళ్ల పుణ్యక్షేత్రం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గంగాస్నానాలకు అత్యంత ప్రసిద్ధి గాంచిన ఈ క్షేత్రానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. మండు వేసవిలో సైతం ఇక్కడి బండరాతి పొరల నుండి స్వచ్ఛమైన నీరు ఉబికి రావడం ఈ క్షేత్రం యొక్క దైవిక ప్రత్యేకత. ఈ పవిత్ర జలాల్లో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు జోడు లింగాల శివాలయాన్ని, వేంకటేశ్వర స్వామిని, గణపతిని, హనుమంతుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏసీపీ మడత రమేష్ క్షేత్రాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీస్ శాఖ ప్రత్యేక చొరవతో ఆలయ ప్రాంగణానికి నూతన రంగులు అద్ది, భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించారు. బహుగుళ్లకు రంగులు వేయించిన ఏసిపి మడత రమేష్ ను గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఇంద్రసేనరెడ్డి, ముత్తారం ఎస్ఐ రవి కుమార్, ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మచ్చపేట గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్, ఉప సర్పంచ్ దొంతుల రాకేష్, వార్డు సభ్యులు కలవేన దేవరాజ్, బంధారపు సాగర్, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి కుమారస్వామి, యూత్ సభ్యులు అలిశెట్టి మహేష్, పోలుదసారి రమేష్‌తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శివయ్య కృపకు పాత్రులయ్యారు.





# సుందరగిరిలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**సూర్య చిగురుమామిడి**

మండలంలోని సుందరగిరి గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ గ్రామాలలో మహాశివరాత్రి వేడుకలను నిర్వాహకులు ఆదివారము వైభవంగా నిర్వహించారు. సుందరగిరి గ్రామంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన పురాతన శివాలయంలో వేకువజాము నుంచే భక్తులు తండోపతండాలుగా పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన పురాతన శివాలయంలో వేకువ జామునుంచే భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు శివుడికి రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు చేస్తుండడంతో శివనామస్మరణతో మారుమోగడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.కళ్యాణంతోపాటు హోమం,ఊరేగింపు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.భక్తులు ఆలయం వద్ద కోడెమొక్కులను చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి,ఆలయ చైర్మన్ బాకం ఆంజనేయులు,ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,తాజామాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,బొజ్జ మల్లేష్,బాకం పెద్ద అంజయ్య, బాకం చిన్న అంజయ్య,కేంశెట్టి శంకర్,బాకం సంతోష్,పత్రి రాజు, సదానందం, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శివరాత్రి కి మార్మోగిన ఆలయాలు.

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి, మండలాలలో శివరాత్రిని పురస్కరించుకొని శివనామస్మరణముతో మారుమోగిన ఆలయాలు,.చిగురు మామిడి , శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రేకొండ ,బొమ్మనన్న పెల్లి, సుందరగిరి ,రామంచ ,,చిన్నము ల్కనూర్ , శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు, అనంతరం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్. మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, బోలో శంకరున్ని,వేడుకున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పి టి సి గీకురు రవీందర్, సర్పంచ్ భవాని శివప్రసాద్, ఉప సర్పంచ్ విజయలక్ష్మి రాజు, చిట్టుమల్ల రవీందర్, పోటు మల్లారెడ్డి, కయ్యం వీరయ్య, లక్ష్మణ్, ఆలయ చైర్మన్ బాకం ఆంజనేయులు, తమ్మిశెట్టి రమేష్, అర్చకులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతకు నిదర్శనంగా తండాలో సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలం గంగరాం తండాలో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 287వ జయంతి వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై మహరాజ్ చిత్రపటానికి పుష్పమాలలు అర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సేవాలాల్ మహరాజ్ బోధించిన ఐక్యత, సమానత్వం, సేవాభావం సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. తండావాసులు మహరాజ్ ఆశయాలను ఆచరిస్తూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.గంగరాంతండాలో తాగునీరు, రహదారులు, విద్యుత్, విద్యా సదుపాయాల వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగారాంతండా సర్పంచ్ వినోద్ నాయక్,జిల్లా సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి,తహసీల్దార్ కిరణ్ కుమార్,మాజీ ప్యాక్స్ చైర్మన్ రాజానర్సింగరావు, నాయకులు చిలువేరీ నారాయణ, ముత్యం శంకర్, ప్రజాప్రతినిధులు, తండా పెద్దలు, గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో సాఫీగా కొనసాగాయి.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన రామగుండం కాంగ్రెస్ కార్పొరేటర్లు

## - ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వక భేటీ

**సూర్య-గోదావరిఖని:**

ఇటీవల జరిగిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఘన విజయం సాధించిన 38 మంది కార్పొరేటర్ల తోపాటు ఇతర పార్టీల నుంచి వచ్చిన కార్పొరేటర్లు కూడా ఆదివారం హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశానికి రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నేతృత్వం వహించారు. ఎన్నికల్లో పార్టీకి లభించిన విశేష విజయంపై ముఖ్యమంత్రికి కార్పొరేటర్లు కృతజ్ఞతలు తెలిపారు. నగర అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సీఎంతో చర్చించినట్లు సమాచారం. రామగుండం నగరాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వ పూర్తి సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని, పారదర్శక పాలనతో నగర అభివృద్ధికి కృషి చేయాలని కార్పొరేటర్లకు సూచించినట్లు తెలిసింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తేనే పార్టీ బలం మరింత పెరుగుతుందని ఆయన పేర్కొన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. భేటీ అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మీడియాతో మాట్లాడుతూ రామగుండం అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశం నగర రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపినట్లు పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు.



# ఆలయ గోడలకు అధికార పార్టీ రంగు

## - దెబ్బతింటున్న భక్తుల మనోభావాలు

**సూర్య, సారంగాపూర్**

సమాజంలో నిత్యం రకరకాల ఒత్తిడులతో సతమతమయ్యే ప్రజలు వాటిని దూరం చేసుకోవడానికి దేవస్థానాలకు వెళుతుంటారు. ఇతర మతస్తులు వారి ప్రార్తనా మందిరాలకు వెళితే హిందువులు దేవాలయాలకు వెళుతుంటారు. అయితే దేవాలయాల్లో కూడా భక్తులకు ప్రశాంతత లేకుండా ఆలయ అధికారులు వ్యవహరిస్తున్నారు. దేవస్థానం గోడలకు అధికార కాంగ్రెస్ పార్టీ జెండాను పోలి ఉన్న రంగులను వేసి భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరించారు జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలో ఉన్న దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయ అధికారులు. మహా శివరాత్రిని పురస్కరించుకుని ఐదు రోజుల పాటు స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలు అత్యంత



వైభవంగా కొనసాగుతాయి. లక్షలాది మంది భక్తజనం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలు ప్రారంభానికి ముందు ఆలయానికి రంగులు వేస్తుంటారు. అయితే ఈ సంవత్సరం గోడలకు మూడు రంగులు వేయడంతో దర్శనానికి వచ్చిన భక్తులను అయోమయానికి గురిచేస్తుంది...ఈ సంఘటన పట్ల హిందూ సంఘాలు, దార్మిక సంస్థలు మండిపడుతున్నాయి.అధికార పార్టీ రంగు కాదంటే జాతీయ జెండా ను సైతం అవమానించినట్లేనని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.భక్తుల మనోభావాలు కాపాడాలి.కాగా దుబ్బరాజన్న దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతోపాటు బొట్టు పెట్టడం లేదని పలువురు భక్తులు ఆరోపించారు. అరుణ్, వి హెచ్ పి నాయకులు.గుడి సుందరీకరణలో బాగంగా అధికార పార్టీ రూపం వచ్చే విధంగా రంగులు వేసి భక్తుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా వ్యవహరించిన దేవాదాయ శాఖ అధికారులు వెంటనే మరో రంగు వేసి భక్తుల మనోభావాలు కాపాడాలనీ వి హెచ్ పి నాయకులు అరుణ్ డిమాండ్ చేశారు.

## దుర్శేడ్ లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**సూర్య, కొత్తపల్లి**



కరీంనగర్ రూరల్ ; మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నాలుగవ డివిజన్ దుర్శేడ్ లో గల శ్రీ మర కత లింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయం లో ఉదయం 2 గంటల 30 నిమిషాల నుండి 6 గంటల వరకు పంచ సహస్ర మహాఫల పంచామృతాభిషేకం జరిగింది, మహా రుద్ర అభిషేకములు, వేద విద్యార్థుల చేత 1200 సార్లు రుద్ర వేద పారాయణం మరియు సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు శ్రీ శివ పార్వతుల పల్లకి సేవ శోభాయాత్ర మరియు 7గంటల 30 నిమిషాలకు శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం రాత్రి 10 గంటలకు 108 లీటర్ల పంచామృతాలతో మహా పంచామృత అభిషేకము రాత్రి 12 గంటల 30 నిమిషాలకు లింగోద్భావ పూజ కార్యక్రమాలు దేవాలయ అర్చకులు బ్రహ్మశ్రీ దేవరాజు ప్రశాంత్ శర్మ, మల్లా వజ్జుల రఘునాథ శర్మ పిప్పళ్ళ పల్లి చంద్రశేఖర శర్మ గట్టు సాయి విశాల్ శర్మ  ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మరకతలింగ రాజ రాజేశ్వర స్వామి వారి అనుగ్రహం పొందారు.

## శివరాత్రి ఉత్సవాలలో కల్వచర్ల శ్రీ సత్య సాయి భజన మండలి సేవలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని పురాతన శ్రీ ఉమామహేశ్వర స్వామి శివాలయంలో వైభవంగా జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి విచ్చేసిన భక్తజనులకు కల్వచర్ల శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఉచిత పాదరక్షల శిబిరం నిర్వహించి భద్రత సేవ మరియు క్యూలైన్లలో ఉన్న భక్తులకు గ్లాసులు ద్వారా నీటి పంపిణీ చేశారు. మొదట గ్రామ సర్పంచి శ్రీమతి రేండ్ల శారద శ్రీ సత్య సాయి ఫోటోకు పూలమాలతో ప్రార్థన చేసి టెంకాయ కొట్టి ప్రారంభించారు. కల్వచర్ల శ్రీ సత్య సాయి భజన మండలి కన్వీనర్ నూక రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో  8ఇంక్లైన్ కాలనీ సమితి కన్వీనర్ కే.శ్రీనివాస్, సభ్యులు పీ.మల్లయ్య, కే.కిష్టయ్య, లక్ష్మినారాయణ, రాజయ్య, బూర్ల ఎల్లయ్య, కొండ సమ్మయ్య, భాస్కర్, తాటిపాముల శ్రీనివాస్, టీ.రాజ్యలక్ష్మి, పుష్పలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరి సేవను గుర్తించిన ఆలయ కమిటీ చైర్మన్ రేండ్ల కుమారస్వామి, సర్పంచి రేండ్ల శారద, భక్తులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విలాసాగర్ లో శ్రీ శ్రీ శ్రీ త్రిలింగ సంగమేశ్వర శివరాత్రి ఉత్సవాలు వైభవంగా

### - నేడు శివ కళ్యాణం

**సూర్య, బోయినపల్లి**





మండలంలోని విలాసాగర్ గ్రామంలో ఉన్న చారిత్రక 12వ శతాబ్దపు శ్రీ శ్రీ శ్రీ త్రిలింగ సంగమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్టు సర్పంచ్ ఏనుగుల కనకయ్య తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో భాగంగా, మహాశివరాత్రి రోజు మహా లింగార్చన, లింగోద్భవకాల మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సోమవారం శివ కళ్యాణ మహోత్సవం ముఖ్యమైన కార్యక్రమాలు. విలాసాగర్ త్రిలింగ సంగమేశ్వర శివరాత్రి విశేషాలు ప్రాముఖ్యత ఇది కాకతీయుల కాలం నాటి రెండవ ప్రోల కాలం ప్రసిద్ధ శివాలయం, ఇక్కడ ఒకే గర్భాలయంలో మూడు శివలింగాలు  ఉంటాయి.మహాశివరాత్రి రోజున ప్రత్యేక పూజలు, మరుసటి రోజు శివ కళ్యాణ మహోత్సవం  అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. శివరాత్రి రోజు పెద్ద ఎత్తున భక్తులు మొక్కలు చెల్లించుకున్నారు.చారిత్రక కట్టడం కావడంతో పర్యాటకులను, భక్తులను బాగా ఆకర్షిస్తుంది. సర్పంచ్, ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో భారీ నష్టం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని రజక వాడలో శనివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో భారీ నష్టం సంభవించింది. రజక వాడలో అగ్ని ప్రమాదం సంభవించిన ఇంటిలో మూడు కుటుంబాలను నివసిస్తు న్నాయి. విద్యుదాఘాతం వల్ల మంటలు రావడంతో భయపడిన మూడు కుటుంబాల వారు ఇంటి నుండి బయటకు పరుగులు పెట్టారు. మంటలు తీవ్రంగా కావడంతో భారీ నష్టం జరిగింది. ఈ సందర్భంగా ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలడంతో గోడ పాక్షికంగా ధ్వంసం అయింది. ఈ సందర్భంగా మూడు ఇండ్లలో ఉన్న ఫ్యాన్లు, ఫ్రిజ్లు, టీవీలు, మంచాలు, తలుపులు, ఇంటి పైకప్పు కర్రలు, ఇతర వస్తువులు పూర్తిగా మంటలకు ఆహుతి అయ్యాయి. కాగా కుమార్ ఇంట్లో రెండు లక్షలు 500 నోట్ల రూపాయలు పాక్షికంగా కాలి పోయాయి. ఈ భారీ అగ్ని ప్రమాదం వల్ల సుమారు 15 లక్షల రూపాయలు, మూడు కుటుంబాలకు నష్టం వాటిల్లాయి. ఫైర్ అధికారులు మంటలను అర్పడానికి తీవ్రంగా కష్టపడ్డారు. వారికి తోడుగా చుట్టుపక్కల ఉన్న ప్రజలు సైతం మంటలను ఆర్పారు. కాగా సంబంధిత అధికారులు అగ్ని ప్రమాదం వలన నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## కల్వచర్ల శివరాత్రి ఉత్సవాలలో సత్యసాయి సమితి సేవలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని పురాతన శ్రీ ఉమామహేశ్వర స్వామి శివాలయంలో వైభవంగా జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి చేసిన భక్తజనులకు 8వ కాలనీ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత పాదరక్షల భద్రత సేవ మరియు క్యూలైన్లలో ఉన్న భక్తులకు గ్లాసులు ద్వారా నీటి పంపిణీ చేశారు. మొదట గ్రామ సర్పంచి శ్రీమతి రేండ్ల శారద శ్రీ సత్య సాయి ఫోటోకు పూలమాలతో ప్రార్థన చేసి టెంకాయ కొట్టి ప్రార్ధించారు ఈ కార్యక్రమంలో కల్వచర్ల శ్రీ సత్య సాయి భజన మండలి కన్వీనర్ నూక రమేష్, 8ఇంక్లైన్ కాలనీసమితి కన్వీనర్ కే.శ్రీనివాస్, సభ్యులు పీ.మల్లయ్య, కే.కిష్టయ్య, లక్ష్మినారాయణ, రాజయ్య, బూర్ల ఎల్లయ్య, కొండ సమ్మయ్య, భాస్కర్, తాటిపాముల శ్రీనివాస్, టీ.రాజ్యలక్ష్మి, పుష్పలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరి సేవను గుర్తించిన ఆలయ కమిటీ చైర్మన్ రేండ్ల కుమారస్వామి, సర్పంచి రేండ్ల శారద, భక్తులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎం కప్ లో రాష్ట్రస్థాయికి కృష్ణవేణి విద్యార్థులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెం ట్ స్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల కు ఎంపికయ్యారు. శనివారం సుల్తానా బాద్ లో సీఎం కప్ అండర్-16 క్యాటగిరి లో షాట్  పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ఏ.వైష్ణవి బంగారు పతకం, ఎస్.స్పందన సిల్వర్ పథకం సాధించారు.వీరిని డైరెక్టర్ చందుపట్ల తిరుపతిరెడ్డి,ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, పి.ఈ.టి ఏ.రంజిత్ కుమార్ అభినందించారు.

## అపర భద్రాద్రిలో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు స్వామివారికి ఉదయం 5 గంటల నుండి అర్చనలు, అభిషేకములు నిర్వహించారు. ఉదయం 10:30 గంటలకు శివపార్వతుల కళ్యాణాన్ని కనుల పండుగగా జరిపించారు. కళ్యాణాన్ని తిలకించడానికి శివ భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మారుమోగింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకో ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు, ఈవో కందుల సుధాకర్ లు అన్ని ఏర్పాట్లను చేశారు. కళ్యాణం అనంతరం స్వామివారిని దర్శించుకుని భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# వీణవంకలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం

## - మార్మోగిన శివనామస్మరణ

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని ఘన్ముకుల, నర్సింగాపూర్ గ్రామ శివాలయాలు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తజన సంద్రమయ్యాయి. ఆదివారం శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు.



**- ఆధ్యాత్మిక శోభతో శివమయమైన గ్రామం**

తెల్లవారుజామున 5 గంటలకే ఆలయ ద్వారాలు తెరుచుకున్నాయి. సుప్రభాత సేవతో ప్రారంభమైన వేడుకలు, అనంతరం జరిగిన ఆరాధన, మహా రుద్రాభిషేకాలు ఆధ్యాత్మిక అనుభూతిని పంచాయి. భక్తులంతా 'శివోహం... భోళా శంకర' అంటూ చేసిన నినాదాలతో గ్రామం శివనామస్మరణతో మారుమోగిపోయింది.

**- వైభవంగా కల్యాణ వేడుక, కోడె మొక్కులు...**

ఉదయం 7 నుండి 10 గంటల వరకు భక్తులు పెద్ద ఎత్తున కోడె మొక్కులను చెల్లించుకున్నారు. వృషభ లగ్న సుముహూర్తాన వేద మంత్రోచ్ఛారణల మధ్య శివపార్వతుల కల్యాణం కనులపండువగా జరిగింది.

**- ప్రముఖుల హాజరు...**

ఈ వేడుకలో సర్పంచులు దాసరపు సరోజన రాజేంద్రప్రసాద్, జడల రమేష్, మాజీ వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, ఎస్ఐ ఆవుల తిరుపతి తదితరులు తమ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.



# ఏ.ఐ.ఎఫ్.బి కార్పొరేటర్‌లకు విప్ జారీ..?

## - పార్టీని ధిక్కరిస్తే చర్యలు... ఏఐఎఫ్‌బి కార్పొరేటర్‌ను బిజెపిలో చేర్పించుకోవడం సిగ్గుచేటు...

## - ఏఐఎఫ్‌బి రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి...

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ కార్పొరేటర్ విపుల సాయి జ్యోతి, 27వ కార్పొరేటర్ బోట్ల శ్యామలలకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ విప్ జారీ చేయడం జరిగిందని..ఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి అన్నారు. ఆదివారం రోజు కరీంనగర్ కార్యాలయంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బండారి శేఖర్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జోజి రెడ్డి మాట్లాడుతూ ఏఐఎఫ్బి పార్టీ బి ఫాం పైన గెలిచిన ఇద్దరు కార్పొరేటర్లలో ఒకర్ని 15 డివిజన్ కార్పొరేటర్ సాయి జ్యోతిని కేంద్ర మంత్రి బండి బిజెపిలో చేర్చుకోవడం సిగ్గుచేటు అని అన్నారు.ఒక కమ్యూనిస్టు పార్టీలో గెలిచిన అభ్యర్థులను బిజెపి పార్టీలో చేర్చుకోవడానికి బండి సంజయ్ కి సిగ్గుండాలి అని, మేయర్ స్థానం కోసం బిజెపి వాళ్లు నీచమైన రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. బిజెపికి మేయర్ ఎన్నుకోవడానికి పూర్తిస్థాయిలో కార్పొరేటర్లు లేరని కావున ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ మరియు ఇతర పార్టీల నుంచి గెలిచిన వారిని కిడ్నాప్ చేసి పార్టీలో చేర్చుకోవడం జరుగుతుందని. ఇప్పటివరకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్పొరేషన్‌లో ఎవరికి మద్దతు ఇవ్వాలో అధికారికంగా ప్రకటించలేదని మా పార్టీ బీఫామ్ పైన గెలిచి ఇతర పార్టీలకు వెళితే నాయపనమైన ఏమైనా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్లకు విప్ జారీ చేయడం జరిగిందని సోమవారం ఉదయం 10 గంటల వరకు ఆలిండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ కేంద్ర రాష్ట్ర కమిటీలు ఎవరికి మద్దతు ఇవ్వాలో స్పష్టత వస్తుందని బిజెపికి మద్దతు ఇచ్చే పరిస్థితి లేదని మత రాజకీయాలను రెచ్చగొట్టే విధంగా బిజెపి వాళ్లు చేస్తున్నారని దీని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బీఫామ్ పైన గెలిచిన కార్పొరేటర్ ఇండిపెండెంట్ అభ్యర్థులుగా బిజెపి పార్టీ గుర్తిస్తుందని ఏ పార్టీలో గెలిచారో కూడా తెలుసుకోకుండా ఇతర పార్టీలో గెలిచిన వారికి బిజెపి కండువలు వేస్తున్నారని అన్నారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కమిటీ కరీంనగర్లో కార్పొరేషన్ లో గెలిచిన 15 డివిజన్ కార్పొరేటర్ సాయి జ్యోతి 27 డివిజన్ కార్పొరేటర్ శ్యామలకు విప్ జారీ చేయడం జరిగిందని పార్టీని ధిక్కరిస్తే పార్టీ పరంగా చర్యలు తప్పవని అన్నారు.ఈ మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బండారి శేఖర్ నగర అధ్యక్షుడు సత్య రావు తదితరులు పాల్గొన్నారు.





# ధ్యానంతో మానసిక ప్రశాంతత

## - ఏసీపీ మాధవి

**సూర్య, హుజూరాబాద్.**



నేటి యాంత్రిక యుగంలో ఉరుకుల పరుగుల జీవితాలు గడుపుతున్న నేటి మనుషులు ధ్యానం వల్ల మానసిక ప్రశాంతత పొందుతారని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి అన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం రాత్రి హుజురాబాద్ సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో మహా జ్ఞాన జాగరణ కార్యక్రమం పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ...మనిషి అనేక సమస్యలతో సతమతమవుతాడని వీటన్నిటి నుండి మనిషికి ప్రశాంతత మానసిక నిచ్చలత రావాలంటే ధ్యానం చేయాలని అన్నారు. ధ్యానం వల్ల అన్ని సమస్యలు క్రమక్రమంగా పరిష్కారం అవుతాయని అన్నారు. అనంతరం పిరమిడ్ స్పిరిచువల్ బ్రహ్మవిద్య రిష్ట జక్కపద్మ మాట్లాడుతూ...ధ్యానం వల్ల అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ధ్యానం చేయడం వల్ల మనకు ఉన్న సమస్యలను అధిగమించడానికి మానసిక శక్తి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ ధ్యానం మాస్టర్ చింతా అనిల్ కుమార్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, మూగల రాజిరెడ్డి, మురికి శివ దయాల్, క్యాస ఉపేందర్, క్యాస రవీందర్, విజయ్, జెకె ప్రభాకర్, శోభ, గోలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# లోక్‌సత్తా సీనన్నకు ఘన నివాళి

**సూర్య, కరీంనగర్**



అవినీతి రహిత సమాజం కోసం పోరాడిన యోధుడు, అందరిచే "లోక్‌సత్తా సీనన్న" అని ఆప్యాయంగా పిలవబడే నరెడ్ల శ్రీనివాస్ 5వ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ ఫిలిం భవన్‌లో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. లోక్‌సత్తా ఉద్యమ సంస్థ, కరీంనగర్ వినియోగదారుల మండలి సభ్యులు మరియు ఆయన అనుచరులు పెద్ద సంఖ్యలో హాజరై, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆర్.చంద్ర ప్రభాకర్, గంగాధర్,ఎస్. లక్ష్మీనారాయణ, కె.ఎస్. నారాయణ, టి.అరుణ్, లక్ష్మన్ కుమార్ ప్రసంగిస్తూ.. శ్రీనివాస్ సమాజం కోసం చేసిన విశేష కృషిని, అవినీతిపై ఆయన సాగించిన రాజీలేని పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు. పారదర్శకమైన, సామాన్యుడికి న్యాయం జరిగే సమాజం కోసం ఆయన కన్న కలలు నేటికీ మనందరికీ మార్గదర్శకమని వారు కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, సామాన్యులకు నిరంతరం సేవ చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని సభ్యులందరూ ప్రతిన బూనారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

## - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, గంగాధర**



సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా పండుగలు నిలుస్తాయని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గంగాధర మండలం కొండన్నపల్లి సహస్ర లింగేశ్వర ఆలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సందర్భంగా ఆలయ పురోహితులు, నిర్వాహకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించి, ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివుని ఆశీర్వాదంతో చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని నియోజకవర్గ ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, సర్పంచులు రెండ్ల శ్రీనివాస్, కాదరి హారిక కనుకయ్య, వేముల భాస్కర్,పడాల భాగ్యలక్ష్మి రాజన్న, రామిడి రాజిరెడ్డి, సాగి అజయ్ రావు,తూం రాజు, వేముల అంజి, చందు, మేర్గ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# "ఆలయాల్లో"మారుమోగిన "శివోహం"...

**- "శివాలయాల్లో" ప్రత్యేక "పూజలు"**

**- ఘనంగా "శివపార్వతుల కల్యాణం"**

**సూర్య, రామడుగు**



మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని రామడుగు మండలంలో అన్ని గ్రామాలలో మహాశివరాత్రి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉదయం నుండే శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. రామడుగు మండలంలోని గుండి గోపాల్రావుపేట వెధిర వెలిచాల దేశరాజుపల్లి రుద్రారం రంగసాయిపల్లి లక్ష్మీపూర్ తో పాటు అన్ని గ్రామాలలో ఉదయం నుండి చిన్నారులతో కలిసి కుటుంబ సభ్యులతో ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. ఉదయం నుండే ఉపవాసంతో తెల్లవారుజాము వరకు జాగరణ చేశారు. శివాలయాలలో అర్ధరాత్రి వరకు శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ శివపార్వతుల కల్యాణం ఉత్సవానికి మహిళలు భక్తులు చిన్నారులు యువకులు పెద్ద ఎత్తున హాజరై భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి చేతుల మీదుగా గౌతమికి పి హెచ్ డి పట్టా

**- రామడుగుకు చెందిన బసరవేణి గౌతమికి అగ్రికల్చర్ పీహెచ్డీ పట్టా**

**- అభినందించిన ముదిరాజ్ కులస్తులు గ్రామస్తులు**

**సూర్య, రామడుగు**



రామడుగు మండల కేంద్రానికి చెందిన బాసర వేణి గౌతమి ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన 64వ కాన్వికేషన్ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా అగ్రికల్చర్ పీహెచ్డీ పట్టాను అందుకున్నారు. బసరవెల్లి సుగుణ గంగయ్య దంపతుల కుమార్తె గౌతమి. ముదిరాజ్ కులానికి చెందిన గౌతమి తన కఠోర శ్రమతో ఈ ఘనత సాధించడం పట్ల రామడుగు ముదిరాజ్ సంఘం సభ్యులు గ్రామస్తులు ప్రత్యేకంగా ఆమెనుఅభినందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సామాజిక న్యాయం కోసం పోరాడిన యోధుడు అంబేద్కర్

**-నివాళులర్పించిన రేచపల్లి సర్పంచ్ బాస మహేష్ పటేల్**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ కార్యవర్గ సభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామ సర్పంచ్ బాస మహేష్ పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమ నిర్వాహకుడు నల్ల శ్యామ్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం, సామాజిక సంస్కరణలపై ఆయన ఆలోచనలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని అంబేద్కర్ జీవితం, ఆశయాలను విస్తృతంగా ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశంతో ప్రతి ఆదివారం స్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బాస మహేష్ మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం భారత రాజ్యాంగ శిల్పి మాత్రమే కాకుండా సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. “విద్య పొందండి, సంఘటితంగా ఉండండి, పోరాడండి” అనే ఆయన సందేశం నేటికీ సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం విలువలను ఆచరణలో పెట్టి సమాన భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ నిర్వాహకుడు నల్ల శ్యామ్ కు అభినందనలు తెలుపుతూ, అంబేద్కర్ స్మరణ కార్యక్రమం బహుజనుల హక్కుల కోసం చేసిన త్యాగాలను గుర్తు చేసుకోవడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య, ఆనంతుల కాంతారావు, మేనేని రవీందర్ రావు, మగ్రిపల్లి శ్రీనివాస్, కంటె అంజయ్య , పులి నర్సయ్య ,సుంకరిపల్లి అశోక్, దాసరి లచ్చయ్య, సిరికొండ, బొల్లం ప్రభాకర్, సంకె మహేష్,చెనల్ల సుమన్,నల్ల సురేష్,బంద్ర శ్రీనివాస్ తదితర అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం

**-శైవ ఆలయాలలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు**

**సూర్య, రాయికల్**





మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శైవ ఆలయాలలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శివాలయం,గుడి కోట పంచముఖ లింగేశ్వర ఆలయం,మండలంలోని కొత్తపేట శ్రీ రాజ రాజేశ్వర నాగాలాయం,రామాజీపేట శివాలయం,అల్లిపూర్ అంగడి రాజ రాజేశ్వరాలయం,ఇటిక్యాల శివాలయం, కిష్టంపేట శివ మార్కండేయ ఆలయం తదితర గ్రామాలలో శివరాత్రి వేడుకలను కన్నుల పండుగ నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఉదయం నుండి ఆలయాలకు తరలివెళ్లి తమ మొక్కులు చెల్లించుకున్నారు.కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మేళ తాళాలు నడుమ భక్తుల శివనామ స్మరణ మధ్య స్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు.కొత్తపేట రాజరాజేశ్వర నాగాలయంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి రాయికల్ తహసిల్దార్ నాగార్జున దంపతులు హాజరై,స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి,కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రం గౌడ్,అర్చకులు చెరుకు రాజేశ్వర శర్మ,ఆలయ కమిటీ చైర్మన్ దానవేని రాము, గిరిదావర్ పద్మయ్య,ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ లో తెలంగాణలో అధికారం బి ఆర్ ఎస్ పార్టీ దే

**- చొప్పదండి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు న్యాయవాది కట్టెకోల లక్ష్మణ్**

**సూర్య కొత్తపల్లి, కరీంనగర్ రూరల్**



తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలలో ఉత్తమమైన ఫలితాలు బి ఆర్ ఎస్ పార్టీ సాధించింది అని చొప్పదండి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు న్యాయవాది కట్టెకోల లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గణనీయమైన స్థానాలు మున్సిపల్ ఎన్నికలలో సాధించి ముందుకు దూసుకుపోతుందనీ భవిష్యత్తులో బి ఆర్ ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారని తెలిపారు. కెసిఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఆయన వెంట చొప్పదండి నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

## శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న అనుమల్ల చంద్రమౌళి

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి మండలం లోని పలు ఆలయాల్లో జరిగిన శివరాత్రి వేడుకలలో కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ , సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి పాల్గొని పూజలు నిర్వహించారు.ఆయన వెంట పలువురు పాల్గొన్నారు

## శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**





మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న శివాలయాలు భక్తుల కిటకిటలతో కళకళలాడాయి. వేకువ జామున నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి పరమేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో పూజించారు.అభిషేకాలు, ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు, లింగార్చనలు ఘనంగా నిర్వహించడంతో ఆలయ ప్రాంగణాలు శివనామస్మరణతో మార్మోగాయి. “ఓం నమశ్శివాయ” నామస్మరణతో పాటు భజనలు, హారతులు భక్తులను పరవశింపజేశాయి.శివాలయాల్లో భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాయి. క్యూలైన్లు, తాగు నీరు, ప్రసాద పంపిణీకి సముచిత ఏర్పాట్లు చేశారు. కొన్ని ఆలయాల్లో రాత్రి వరకు జాగరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగాయి. మహా శివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు శివలింగ దర్శనం అనంతరం ప్రసాదం స్వీకరించి వ్రతాన్ని విరమించారు. ఈ సందర్భంగా శివ భక్తి వాతావరణం జిల్లావ్యాప్తంగా వెల్లివిరిసింది.

## ద్వారకామయి ఆసుపత్రి కరీంనగర్ వారి ఉచిత వైద్య శిబిరము

**సూర్య బోయినపల్లి**



విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య ఆధ్వర్యంలో ద్వారకామయి ఆసుపత్రి కరీంనగర్ వారి ఉచిత వైద్య శిబిరము ఆదివారం నిర్వహించరు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగుల కనకయ్య , వార్డు సభ్యులు కమటం రాజమహేందర్ ,హాస్పిటల్ మేనేజ్మెంట్ డాక్టర్ శ్రావ్య శ్రీ, డాక్టర్ రాజేష్ రెడ్డి ,డాక్టర్ రాథోడ్ ,జువ్వెంతల శ్రీనివాస్ రెడ్డి , ప్రశాంత్ ,మార్కెటింగ్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎలబాక సరళ అనారోగ్యంతో మరణించారు. ఆదివారం విషయం తెలిసి రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటాహుటిన వెళ్లి మృతి పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తక్షణ సహాయం నిమిత్తం మృతురాలి భర్త, కుమారులకు రూ. 2 వేలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మాజీ సర్పంచ్ వెంట ఎలబాక తిరుపతి, చారి, వినయ్, సతీష్, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## తడగొండలో పుల్వామా అమరవీరులకు యువత నివాళి

**సూర్య బోయినపల్లి**



పుల్వామా ఉగ్రదాడి జరిగి నేటికీ ఏడేళ్లు ఈ సందర్భంగా బోయినపల్లి మండలం తడగొండలో యువకులుదేశం యొక్క వీర జవాన్లకు ఘనంగా నివాళులర్పించారు. దేశ రక్షణ ధ్యేయంగా. ప్రాణాలను ఘనంగా పెట్టిన వీర జవాన్లకు శతకోటి వందనాలు. మీ త్యాగం వెలకట్టలేనిది, మీ ధైర్యం మరువలేనిది. పుల్వామా అమరవీరుల బలిదానాన్ని యావత్ భారత్ ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. 2019 ఫిబ్రవరి 14న మాతృభూమి రక్షణలో ప్రాణ త్యాగం చేసిన 40 సిఆర్పిఎఫ్ మంది అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. యువకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శివాలయం పూజలలో ఆర్జీ-3 జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని జీఎం కార్యాలయం పక్కన ఉన్న శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. సింగరేణి ఉద్యోగులు, అధికారులు, చుట్టుపక్కల గ్రామాల నుండి భారీగా భక్తులు హాజరయ్యారు. పూజలలో ఆర్జీ-3 జనరల్ మేనేజర్ సుంకర. మధుసూదన్ పాల్గొన్నారు.

## కల్వచర్ల శివరాత్రి ఉత్సవాలలో సత్యసాయి సమితి సేవలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని పురాతన శ్రీ ఉమామహేశ్వర స్వామి శివాలయంలో వైభవంగా జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి చేసిన భక్తజనులకు 8వ కాలనీ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత పాదరక్షల భద్రత సేవ మరియు క్యూలైన్లలో ఉన్న భక్తులకు గ్లాసులు ద్వారా నీటి పంపిణీ చేశారు. మొదట గ్రామ సర్పంచి శ్రీమతి రేండ్ల శారద శ్రీ సత్య సాయి ఫోటోకు పూలమాలతో ప్రార్థన చేసి టెంకాయ కొట్టి ప్రార్థించారు ఈ కార్యక్రమంలో కల్వచర్ల శ్రీ సత్య సాయి భజన మండలి కన్వీనర్ నూక రమేష్, 8ఇంక్లైన్ కాలనీసమితి కన్వీనర్ కే.శ్రీనివాస్, సభ్యులు పీ.మల్లయ్య, కే.కిష్టయ్య, లక్ష్మినారాయణ, రాజయ్య, బూర్ల ఎల్లయ్య, కొండ సమ్మయ్య, భాస్కర్, తాటిపాముల శ్రీనివాస్, టీ.రాజ్యలక్ష్మి, పుష్పలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరి సేవను గుర్తించిన ఆలయ కమిటీ చైర్మన్ రేండ్ల కుమారస్వామి, సర్పంచి రేండ్ల శారద, భక్తులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎం కప్ లో రాష్ట్రస్థాయికి కృష్ణవేణి విద్యార్థులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెం ట్ స్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల కు ఎంపికయ్యారు. శనివారం సుల్తానా బాద్ లో సీఎం కప్ అండర్-16 క్యాటగిరి లో షాట్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ఏ.వైష్ణవి బంగారు పతకం, ఎస్.స్పందన సిల్వర్ పథకం సాధించారు.వీరిని డైరెక్టర్ చందుపట్ల తిరుపతిరెడ్డి,ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, పి.ఈ.టి ఏ.రంజిత్ కుమార్ అభినందించారు.

## అపర భద్రాద్రిలో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు స్వామివారికి ఉదయం 5 గంటల నుండి అర్చనలు, అభిషేకములు నిర్వహించారు. ఉదయం 10:30 గంటలకు శివపార్వతుల కళ్యాణాన్ని కనుల పండుగగా జరిపించారు. కళ్యాణాన్ని తిలకించడానికి శివ భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మారుమోగింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకో ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు, ఈవో కందుల సుధాకర్ లు అన్ని ఏర్పాట్లను చేశారు. కళ్యాణం అనంతరం స్వామివారిని దర్శించుకుని భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.